

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 454 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 4 ఆగస్టు 2025 | వెల : 4/-



# రేషన్ ఉంటేనే సంక్షేమం!

కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్

ప్రభుత్వ పథకాలు వర్తింపు, దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు.. కొత్త రేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు

దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిన సర్కారు.. దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు

వీరితోపాటు గతంలో రేషన్ కార్డు కలిగి ఉండి పథకాలు పొందనివారు సైతం వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

*కొత్త రేషన్‌కార్డులు పొందిన వారికి ఉచిత విద్యుత్తు, రాయితీపై గ్యాస్ సిలిండర్ తదితర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించనున్నాయి. పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది. 10 ఏళ్లుగా రేషన్‌కార్డులు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వంలో పలు పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. ప్రస్తుతం వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో లబ్ధిదారుల్లో కొత్త ఆశలు చిగురించాయి. వీరితోపాటు గతంలో రేషన్ కార్డు కలిగి ఉండి పథకాలు పొందనివారు సైతం వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు పురపాలక ఆఫీసులు, ఎంపీడీవో(మండల్ పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యాలయాల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. నారాయణపేట జిల్లావ్యాప్తంగా నూతనంగా 11,798 రేషన్‌కార్డులు అందజేయగా, అందులో నూతనంగా 23,701 మందికి అర్హులకు లబ్ధి చేకూరనుంది.*





## ఎన్నికల ఎఫెక్ట్.. 'తమిళనాట 6.5 లక్షల కొత్త ఓటర్లు'

- బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదంలో ఉండగా.. తమిళనాడులో మాత్రం 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారు.
- పెరిగిన ఓటర్లను శాశ్వత వలస కార్మికులు అని పిలిస్తే అసలైన వలస కార్మికులను అవమానించినట్లు అవుతుంది
- కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం

# స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు



- కేసీఆర్ మాటలతోనే.. ఏపీ 'బనకచర్ల' చేపట్టింది
- ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు
- మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నాం
- బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోంది
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుంది
- బీఆర్‌ఎస్‌వి కుల రాజకీయాలు


నిజామాబాద్

స్థానికల సంస్థల ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే ఆధారంగా స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తామని ఉద్ఘాటించారు. కొత్త వారు వచ్చినా పాత నేతలకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఆదివారం నిజామాబా ద్‌లో కాం గ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో టీపీసీసీ - మిగతా3లో



## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

- కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు..
- కేసీఆర్‌పై మంత్రి వివేక్ వెంకట స్వామి ధ్వజం
- తెలంగాణలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేది
- అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారు
- 'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది



## నితిన్ గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు..

- రంగంలోకి పోలీసులు
- మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న నితిన్ గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి.. పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు
- ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు

## ఆయనకు ఏమైనా కారణాలుండొచ్చు

- రాహుల్ వ్యాఖ్యలపై థరూర్
- వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూదిల్లీకి చాలా ముఖ్యమైంది
- ఎందుకంటే భారత్ నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయి
- ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి



# బీఆర్ఎస్‌లో దుమారం!

- బీఆర్ఎస్ నేతలకు ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత
- నువ్వో లిల్లీపుట్.. నా గురించి మాట్లాడతావా?
- బీఆర్ఎస్ నేతపై కవిత ఫైర్
- లిల్లీపుట్ నాయకుడు, నిన్న మొన్న వచ్చిన చోటా మోటా నాయకులు కూడా నాపై మాట్లాడుతున్నారు.
- ఎమ్మెల్సీ కవితకు జగదీష్ రెడ్డి కౌంటర్..
- కవిత గురించి మాట్లాడటం వృథా..





## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్..

- ఆరుగురు ఉగ్రవాదులు హతం
- ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే.
- మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయి
- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నది
- 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి
- మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలి



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ - మిగతా3లో

# ఎన్నికల ఎఫెక్ట్..
# ‘తమిళనాట 6.5 లక్షల కొత్త ఓటర్లు’



**ఢిల్లీ:** ఓటర్ లిస్టు విషయంలో ఎన్నికల సంఘంపై ఇప్పటికే ప్రతిపక్ష పార్టీ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం మరో బాంబు పేల్చారు. తమిళనాడులో ఏకంగా 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారని చెప్పుకొచ్చారు. దీంతో ఓటర్ లిస్ట్‌పై కొత్త చర్చ మొదలైంది. బీహార్‌లో ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులో కూడా ఓటర్ల సంఖ్య పెరిగిందని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తెలిపారు. తాజాగా చిదంబరం ట్విట్టర్ వేదికగా.. ‘ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత ఆసక్తికరంగా మారుతోంది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదంలో ఉండగా.. తమిళనాడులో మాత్రం 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారు. ఇది ఆందోళనకరమైన చర్య. చట్టవిరుద్ధమైనది. పెరిగిన ఓటర్లను శాశ్వత వలస కార్మికులు అని పిలిస్తే అసలైన వలస కార్మికులను అవమానించినట్లు అవుతుంది. తమిళనాడు ఓటర్లు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం లేకుండా చేసేందుకు ఓట్ల పెంపుదల జరిగింది. ఎన్నికల సంఘం తన అధికారాలను దుర్వినియోగం చేస్తోంది. రాష్ట్రాల ఎన్నికల విధానాలను మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోంది. ఈ అధికార దుర్వినియోగాన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా ఎదుర్కోవాల్సిందే’ అని పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడికి శాశ్వత నివాసం ఉన్న ఏ రాష్ట్రంలోనైనా నివసించడానికి, పని చేయడానికి హక్కు ఉంది. అది స్పష్టంగా సరైనది. బీహార్ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న లక్షల మంది వ్యక్తులు రాష్ట్రం నుండి శాశ్వతంగా వలస వెళ్లారు. కాబట్టి వారిని మినహాయించాలని ఎన్నికల సంఘం ఎలా నిర్ణయానికి వచ్చింది?. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుండి శాశ్వతంగా వలస వెళ్లారు అని నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ నిర్వహించకూడదా?. సామూహిక ఓటుహక్కుల తొలగింపు అనేది తీవ్రమైన సమస్య, అందుకే సుప్రీంకోర్టు పిటిషన్లను విచారిస్తోంది’ అంటూ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే చిదంబరం తన పోస్టుకు తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడా ఆందోళన వ్యక్తం చేశాయి.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కేంద్రం గుడ్‌న్యూస్..
# 35 రకాల మందుల ధరలు తగ్గిస్తూ నిర్ణయం..!



దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా 35 రకాల మందుల ధరలను తగ్గించింది. దేశ ప్రజలకు ప్రజలకు మందులను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయిస్తున్న 35 ఔషధాల రిటైల్ ధరలను తగ్గించింది. ఈ ఒంటినొప్పులు, గుండెసంబంధిత, మధుమేహం, మానసిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై తగ్గింపు వర్తించనున్నది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కలుగనున్నది. ఈ మేరకు రసాయనాలు-ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ ఉత్తర్వులను మేరకు జారీ చేసింది. యేసిలోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ ఫిక్స్‌డ్-డోస్ కాంబినేషన్, అమోక్సిసిలిన్-పొటాషియం క్లావ్యులానేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులున్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ విక్రయించే యేసిలోఫెనాక్-పారాసెటమాల్-ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ మాత్ర ధరను రూ.13గా నిర్ణయించింది. క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే అదే ఫార్ములేషన్ ధరను 15.01గా పేర్కొంది. గుండె సంబంధిత వ్యాధులున్న వారు విస్తృతంగా వాడే మెడిసిన్ అయిన అటోర్వాస్టాటిన్ 40 %ఎన్ర% ం క్లోపీడొగ్రెల్ 75 %ఎన్ర% మాత్రల ధరలను రూ.25.61గా నిర్ణయించింది. చిన్నపిల్లలకు ఉపయోగించే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్స్, విటామిన్ డీ లోపం ఉన్న వారిలో వాడే కోలికాల్సిఫెరాల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ ధర రూ.31.77కి తగ్గించింది. రిటైర్లు, డీలర్లు అందరూ మెడికల్ షాపుల్లో తాజా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించింది. ఎక్కువకు ధరకు ఆయా మందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఔషధ ధరల నియంత్రణ ఆర్డినెన్స్ 2013, ఎసెన్షియల్ కమెడిటీస్ యాక్ట్ 1955 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపింది. ఆయా మెడిసిన్ల ధరలు మినహాయించామని.. అదనంగా జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఔషధ తయారీ కంపెనీలు కొత్త ధరల జాబితాను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి.. ఎన్‌పీపీఏ, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్స్‌కు సమర్పించాలని ఆదేశించింది. తాజా ఆదేశాలతో ఆయా ఔషధాలపై ఇప్పటికే ఉన్న ధరల ఉత్తర్వులు రద్దయినట్లు స్పష్టం చేసింది.

# అసహజ మరణాల రికార్డులు డిలీట్
# ధర్మస్థలలో మరో షాకింగ్ విషయం



**ఇంటర్నెట్ డెస్క్:** ధర్మస్థలలో దాదాపు 15 ఏళ్లలో చోటుచేసుకొన్న అసహజ మరణాల రికార్డులు మాయం అయ్యాయి. ఈ విషయాన్ని సమాచార హక్కు చట్టం కార్యకర్త ఒకరు వెలుగులోకి తీసుకొచ్చారు. తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను పూడ్చానని ఓ పారిశుద్ధ్య కార్మికుడి ప్రకటన సంచలనం సృష్టిస్తున్న వేళ ఈ విషయం బయటకు రావడం గమనార్హం. బెళ్తంగడి పోలీసులు 2000-2015 మధ్య అసహజ మరణాల రికార్డును ఓ పద్ధతి ప్రకారం తొలగించినట్లు ఆర్టీఐ కింద చేసిన దరఖాస్తులో వెల్లడైంది. ఈ మేరకు అన్ నేచురల్ డెత్ రిజిస్టర్‌లో ఆ వివరాలు ఉన్నాయని ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో అనుమానాస్పద, లెక్కలోకి రాని మరణాలు చోటు చేసుకొన్నట్లు ఆరోపణలున్నాయి. తాజాగా ఆర్టీఐ కార్యకర్త జయంత్ సిట్ వద్ద ఫిర్యాదు చేశారు. ఓ యువతి మృతదేహాన్ని అక్రమంగా పాతిపెట్టడం తాను చూశానని.. అధికారులు కూడా అక్కడే ఉన్నారని దానిలో పేర్కొన్నారు. దీంతో సిట్ ఫిర్యాదు నమోదు చేసి.. ఆ మృతదేహాన్ని వెలికి తీయాల్సి ఉంది. పోలీసుల పనితీరు తెలుసుకోవడానికి జయంత్ చాలా కాలం నుంచి ఆర్టీఐని వాడుకొంటున్నారు. ఆచూకీ గల్లంతైన వ్యక్తులు, వారి ఫొటోలను తాను చాలా కాలం క్రితమే బెళ్తంగడి పోలీసులను అడిగినట్లు చెప్పారు. కానీ, తమ వద్ద ఉన్న పత్రాలు, పోస్టుమార్టం రిపోర్టులు, వాల్‌పోస్టర్లు, నోటీసులు, ఫొటోగ్రాఫ్‌లు సాధారణ పరిపాలన పరమైన ఆదేశాల మేరకు నాశనం చేసినట్లు వారు చెప్పారన్నారు. దీంతో ఆగస్టు 2వ తేదీన సిట్ వద్ద ఫిర్యాదు నమోదు చేసినట్లు చెప్పారు. గతంలో ఓ యువతి మృతదేహం పోలీసులకు లభించగా.. దానిని నిబంధనలు ఉల్లంఘించి ఘోరంగా పాతిపెట్టారన్నారు. ఇప్పుడు మృతదేహ అవశేషాలు దొరికినా.. వాటిని ఎవరితో పోలుస్తారని ప్రశ్నించారు. ధర్మస్థలలో తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన తొమ్మిది, పదో పాయింట్లలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తవ్వకాలు కొనసాగాయి. తొమ్మిదో ప్రాంతంలోనే తాను ఏడు మృతదేహాలను ఖననం చేశానని చెప్పడంతో కార్మికుల సాయంతో మధ్యాహ్నం వరకు మెల్లగా తవ్వకాలు చేయించారు. అక్కడ ఏమీ కనిపించకపోవడంతో మినీ బుల్డోజర్‌తో పనులు చేయించారు. అక్కడా ఏమీ లభించకపోవడంతో, పదో ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు కొనసాగించారు.

# ‘రెండు రూపాయల డాక్టర్’ ఇకలేరు

**తిరువనంతపురం:** పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నిస్వార్థ సేవకుడు. డాక్టర్ ఏకే రైరూ గోపాల్ అలియాస్ ‘రెండు రూపాయల డాక్టర్’ ఆదివారం (ఆగస్టు 3న) కన్నుమూశారు. ఉత్తర కేరళలోని కన్నూర్‌లో వేలాది మంది జీవితాల్లో నిస్వార్థ సేవ చేసిన డాక్టర్ గోపాల్ పేదలు,అణగారిన ప్రజలకు దశాబ్దాలుగా(ఒక దశాబ్దం అంటే 10ఏళ్లు) రెండు రూపాయిలకే వైద్యం అందించారు. డాక్టర్ ఏకే రైరూ గోపాల్ 50 ఏళ్ల పాటు అతి తక్కువకే రూ.2కే వైద్యం చేసేవారు. అందుకే ఆయనను అందరూ ‘రెండు రూపాయల డాక్టర్..రెండు రూపాయల డాక్టర్’ అని పిలుస్తుంటారు. ఇతర డాక్టర్లు ఒక్క ఓపీకి వందల్లో ఛార్జ్ చేస్తుంటే డాక్టర్ గోపాల్ మాత్రం పేషెంట్ స్థోమతను బట్టి రూ.40, రూ.50 మాత్రమే తీసుకునేవారు. అలా వైద్యం ఖరీదైన తరుణంలో డాక్టర్ గోపాల్ మాత్రం వైద్యంలో దాతృత్వం, నీతికి చిహ్నంగా నిలిచారు. వైద్యుడిగా సేవలందిస్తుండగా.. ఓ రోగి దారుణమైన పరిస్థితిని చూసి చలించిపోయారు. అలా ఆయన ప్రయాణం స్వచ్ఛంద సేవతో ప్రారంభమైంది. నాటి నుంచి ముఖ్యంగా రోజూవారి దినసరి కూలీలు, విద్యార్థులకు, పేదలకు అందుబాటులో సరసమైన వైద్యాన్ని అందించేందుకు తనని తాను అంకితం చేసుకున్నారు. విధులు నిర్వహించే సమయంలో తన మిత్రులు, కుటుంబ సభ్యులు,ఇంకెవరైనా తనని కలిసేందుకు వస్తే రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు.. తన ఇంటి గేటుకు ఓ బోర్డు తగిలించారు. ఆ బోర్డులో రోగులకు చికిత్స చేసే సమయంలో తనకోసం ఎవరూ రావొద్దు. ఒక వేళ రావాలని ప్రయత్నం చేస్తారేమో.. రావద్దు. చిరునవ్వుతో తిరిగి వెనక్కి వెళ్లిపోండి అని రాసి ఉంచారు. అంతలా తన వైద్య సేవల్ని అందించడంలో నిమగ్నమయ్యేవారు.

### ఆయన ఎందుకంత ప్రత్యేకం

50 సంవత్సరాలకు పైగా వైద్య రంగంలో సేవ చేసిన ఆయన రూ.2 రూపాయలకే వైద్యం పొందేలా అవకాశం కల్పించారు. దినసరి కూలీలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ అర్ధరాత్రి 2:15 నుండే రోగుల కోసం వైద్య సేవలు ప్రారంభించి.. ఇలా ప్రతి రోజు 300-400 మంది వరకు రోగులకు చికిత్స అందించేవారు. తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే మందులే సూచించేవారు. గోపాల్‌కు తోడుగా ఆయన సతీమణి డాక్టర్ శకుంతల, సహాయకులు మందులు పంపిణీ చేయడంలో సహాయపడేవారు.


### డాక్టర్ గోపాల్ చేసిన సేవలకు గాను

డాక్టర్ గోపాల్ చేసిన సేవలకు గాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి కేరళలో ఉత్తమ ఫ్యామిలీ డాక్టర్ అవార్డు పొందారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆయన



సేవలను ప్రశంసిస్తూ “ప్రజల డాక్టర్” అని అభివర్ణించారు. ఆయన దగ్గరకు వెళ్లడం అంటే మందు (మెడిసిన్) కోసం కాదు, ప్రేమ కోసం అని స్థానికులు చెబుతుండగా..‘ఆయనను కలిస్తే ఎలాంటి అనారోగ్య సమస్య అయినా ఇట్టే తగ్గిపోతుందనేది రోగుల నమ్మకం. డాక్టర్ గోపాల్ తదనంతరంతో ఆయన సోదరులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాజగోపాల్‌లు వైద్య సేవల్ని కొనసాగించనున్నారు.

## నితిన్ గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు..



**నాగపూర్:** ఇటీవలి కాలంలో బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం సంచలనంగా మారింది. దీంతో, రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న నితిన్ గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి.. పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో, అప్రమత్తమైన పోలీసులు, బాంబ్‌స్క్వాడ్.. గడ్కరీ ఇంట్లో గాలింపు చర్యలు చేపట్టారు. సోదాల తర్వాత ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు. అనంతరం ఫోన్ నంబర్ ఆధారంగా గంటల వ్యవధిలోనే పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నకిలీ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని నాగ్‌పుర్ తులసి బాగ్ రోడ్‌లోని మద్యం దుకాణంలో పనిచేసే ఉమేష్ విష్ణు రౌత్‌గా గుర్తించామన్నారు. బెదిరింపు కాల్ చేయడానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ఆయనకు ఏమైనా కారణాలుండొచ్చు



**ఢిల్లీ:** ఓ వైపు భారత్‌ను మిత్రదేశం అంటూనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీ (నిర్వీర్యమైన ఆర్థిక వ్యవస్థ)లను మరింత దిగజార్చుకోనీయండంటూ వ్యాఖ్యానించారు. వీటిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను రాహుల్ సమర్థించడంపై ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ..కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతివ్వడానికి రాహుల్‌కు మరేమైనా కారణాలు ఉండొచ్చన్నారు. అయితే, రాహుల్ అభిప్రాయంపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదన్నారు. భారత్- అమెరికా సంబంధాలపై థరూర్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూఢిల్లీకి చాలా ముఖ్యమైందన్నారు. ఎందుకంటే భారత్ నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇటీవల థరూర్‌కు కాంగ్రెస్ పార్టీకి మధ్య అభిప్రాయభేదాలు తెరపైకి వస్తున్నాయి. ఆయన వ్యవహార శైలిపై సొంత పార్టీలో అసంతృప్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్‌పై థరూర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత నుంచి దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్యం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. ఇరు దేశాలు ఆర్థికవ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. దీనిపై భారత ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందన్నారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు.

## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదుల అంతుచూసేందుకునే భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ అఖల్ మూడో రోజుకు చేరింది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఆరుగురు ముష్కరులు హతమయ్యారు. ఓ జవాన్ గాయపడ్డారు. ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కుల్గాం జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు ఆగస్టు 1న గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య శనివారం రోజంతా కాల్పులు కొనసాగాయాయి. ఈ సందర్భంగా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. మృతులు ఉగ్రవాదులు నిషేధిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించారు.

## మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర
## మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్

**ఇంటర్నెట్‌డెస్క్:** మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ ఆదివారం భోపాల్ చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2008 మాలేగావ్ పేలుళ్ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా అభివర్ణించారు. పార్టీ ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, ఈ కేసులో భాజపాను ఇరికించడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఈ కేసును దేశద్రోహం కింద విచారించాలని డిమాండ్ చేశారు. ఆనాటి పేలుళ్లకు భాజపాను కారణంగా చూపాలని ప్రయత్నాలు చేసిన వారికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. కాంగ్రెస్‌వి మతతత్వ రాజకీయాలని.. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసుల్లో ఇరికించి.. జైళ్లలో హింసించేవారని ఆరోపించారు. మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం శనివారం ప్రజ్ఞా ఠాకూర్ మాట్లాడుతూ.. కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు. అయితే అవన్నీ అబద్ధాలు కావడంతో తాను ఏమీ చెప్పలేదన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నదని మండిపడ్డారు. సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు




సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

# బీఆర్ఎస్‌లో దుమారం!

**హైదరాబాద్/సూర్యాపేట:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు గులాబీ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కవిత వ్యాఖ్యలపై తాజాగా జగదీష్ రెడ్డి స్పందిస్తూ.. 'నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణలు నా గురించి మాట్లాడిన మాటల్ని మరొక్కసారి వల్లే వేసేందుకు ఆమె చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను' అంటూ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'కొంత మంది ఏదో చేసేదామని అనుకుంటున్నారు. వ్యక్తులుగా ఏదో చేస్తామనుకుంటే అది వాళ్ల భ్రమ. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేరు. అందులో ఎలాంటి సందేహం లేదు. నేను చావు తప్పి కన్నులొట్టబోయినట్టు గెలిచాను. కొంత మంది అది కూడా గెలవలేదు కదా. పార్టీ నిర్ణయమే ఫైనల్. పార్టీ గొప్పది. నల్లగొండలో అంతకుముందు ఎక్కువ సీట్లు వచ్చాయి.. అప్పుడు నేనే కారణం అన్నారు.. ఇప్పుడు ఒక్కడినే గెలిచాను.. అందుకే దీనికి కూడా నేనే కారణం. బనకచర్ల, కాళేశ్వరంపై కేసీఆర్‌తో చర్చించాం. కేసీఆర్‌తో చర్చల్లో కవిత విషయమే ప్రస్తావనకు రాలేదు. కవిత వైఖరి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నాను' అంటూ వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో.. కవిత అదే మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. ఆదివారం సూర్యాపేటలోని తన కార్యాలయంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.



నల్గొండ జిల్లాలో జరిగిన 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపునకు తాను బాధ్యత అయితే ఓటమికి తాను బాధ్యుడనని.. పార్టీ అంతిమంగా ఫైనల్ అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారని విమర్శించారు. తాను పార్టీకి సైనికుడునని ఉద్ఘాటించారు. తాను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశానని గుర్తుచేశారు. కవిత గురించి మాట్లాడటం వృథా అని విమర్శించారు. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కానీ కొంతమంది గెలవలేదు కదా అని ప్రశ్నించారు. కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు. తాను చూడలేదని, తాను చూసి ఉంటే స్పందించేవాడనని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

అంతకుముందు.. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని టార్గెట్ చేసి కవిత సంచలన ఆరోపణలు చేశారు. లిల్లీపుట్ నాయకుడు నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశాడు. కన్ను లొట్టపోయి గెలిచిన నాయకుడు.. ఎన్నడు ప్రజా పోరాటాల్లో పాల్గొన లేదు. అసలు బీఆర్ఎస్‌తో మీకేం సంబంధం?. లిల్లీపుట్ నాయకుడు, నిన్న మొన్న వచ్చిన చోటా మోటా నాయకులు కూడా నాపై మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌కు సంబంధం లేని వ్యక్తితో నాపై ఆరోపణలు చేయిస్తున్నారు. వారి వెనక బీఆర్ఎస్‌లో పెద్ద నాయకుడు ఉన్నారు. నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు అన్ని బయటపెడతాను. పార్టీ కూడా సమయం వచ్చినప్పుడు స్పందిస్తుంది అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో ఒక ఆడ బిడ్డగా నాపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ సమాజం మొత్తం రియాక్ట్ అయ్యారు కానీ, బీఆర్ఎస్ పార్టీ స్పందించలేదు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అంటూ విమర్శలు చేశారు. దీంతో, కవిత వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో రాజకీయంగా పెను దుమారం రేపాయి.

# రేషన్ ఉంటేనే సంక్షేమం!

లబ్ధిదారుల్లో ఆశలు

కొత్త రేషన్‌కార్డులు పొందిన వారికి ఉచిత విద్యుత్తు, రాయితీపై గ్యాస్ సిలిండర్ తదితర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించనున్నాయి. పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది. 10 ఏళ్లుగా రేషన్‌కార్డులు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వంలో పలు పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. ప్రస్తుతం వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో లబ్ధిదారుల్లో కొత్త ఆశలు చిగురించాయి. వీరితోపాటు గతంలో రేషన్ కార్డు కలిగి ఉండి పథకాలు పొందనివారు సైతం వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు పురపాలక ఆఫీసులు, ఎంపీడీవో(మండల్ పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యాలయాల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. నారాయణపేట జిల్లావ్యాప్తంగా నూతనంగా 11,798 రేషన్‌కార్డులు అందజేయగా, అందులో నూతనంగా 23,701 మందికి అర్హులకు లబ్ధి చేకూరనుంది.



**లబ్ధిదారుల్లో ఆశలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వీటిలో ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే వంటగ్యాస్, గృహజ్యోతిలో 200 యూనిట్లలోపు ఫ్రీ కరెంట్ లాంటి వాటికి రేషన్‌కార్డు తప్పనిసరి చేసింది. దీంతో కార్డులేని కుటుంబాలు పథకాలకు దూరమయ్యారు. ప్రభుత్వ నిర్ణయంతో ఈ సమస్య తీరనుంది.

**దరఖాస్తు విధానం ఇలా**

గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన మండల పరిషత్తు కార్యాలయాల్లో(ఎంపీడీవో ఆఫీస్), పట్టణాల్లోని లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించాల్సి ఉంటుంది. రాయితీ గ్యాస్ కోసం లబ్ధిదారులు తమ ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్‌లతో పాటు గ్యాస్ కనెక్షన్ ధ్రువీకరణ పత్రాలు కౌంటర్లతో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు సంఖ్యను ప్రజా పరిపాలనలో కలిగి ఉండాలి. అప్పుడు మాత్రమే వారు పథకాలకు అర్హత పొందుతారు. కాగా ప్రస్తుతం వెబ్‌సైట్‌లో రాయితీ వంటగ్యాస్ ఆప్షన్ ఓపెన్ కావడంలేదని గృహజ్యోతి పథకం ఆప్షన్ మాత్రమే సెలక్ట్ అవుతుందని అధికారులు చెబుతున్నారు.

**నిరంతయ ప్రక్రియ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలుకు చేసేందుకు గాను మున్సిపల్ ఆఫీసుల్లో ప్రత్యేక ప్రజాపాలన కౌంటర్‌ను ఏర్పాటు చేశామని నారాయణ పేట పురపాలక సంఘం కమిషనర్? భోగేశ్వర్లు తెలిపారు. నూతనంగా రేషన్‌కార్డులు తీసుకున్నవారు మున్సిపల్? ఆఫీసుల్లో ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకోనివారు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాం. ప్రజాపాలన సేవాకేంద్రం నిరంతర ప్రక్రియ. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పుర కమిషనర్? భోగేశ్వర్లు కోరారు.

**3.10కోట్ల మంది రేషన్ ఉపయోగించుకుంటున్నారు**

రాష్ట్రంలో రేషన్ కార్డు కింద సన్నబియ్యం ఇవ్వడం వల్లనే రేషన్‌కార్డులకు డిమాండ్ పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం తెలిపారు. ఇప్పటివరకు 7లక్షలకు పైగా కొత్త రేషన్?కార్డులు ఇచ్చినట్లుగా చెప్పారు. తెలంగాణలో 96.95లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి వివరించారు. 3.10కోట్ల మంది రేషన్ ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల పంపిణీని కూడా ఆయన ఇప్పటికే ప్రారంభించారు. రేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పథకాలు కూడా వర్తింపజేస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి.

## ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..

**అదిలాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం



**సిద్ధిపేట జిల్లా:** కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి. లక్ష కోట్లు ఖర్చు చేశారు కానీ ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల నీళ్లు పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఆదివారం గజ్వేల్‌లో రేషన్ కార్డుల పంపిణీ అనంతరం మీడియాతో మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులు చేయడానికి మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తున్నాయని వివరించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. తెలంగాణలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు.వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.

**ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం**

'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్‌ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్దిపేట జిల్లాకు అమలు అయ్యాయి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్‌ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నాం, రూ. 12 వేల కోట్లతో సన్న బియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం.సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతులకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షులు మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.

పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని ఉద్ఘాటించారు మహేష్ కుమార్ గౌడ్. మాజీ సీఎం కేసీఆర్ అప్పులు చేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్‌వి కుల రాజకీయాలని ఆక్షేపించారు. బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా ఎల్లో జర్నలిజం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ఏనాడైనా బీసీల గురించి కవిత మాట్లాడారా అని మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

**కేసీఆర్ మాటలతోనే.. ఏపీ 'బనకచర్ల' చేపట్టింది: మహేశ్‌కుమార్ గౌడ్**

గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయని, వాటిని ఏపీ వాడుకోవచ్చని గతంలో కేసీఆర్ అన్నారని.. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసిందని చెప్పారు. తెలంగాణను వదిలేసి రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెలంగాణ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతున్న జనహిత పాదయాత్ర సందర్భంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో నాకు తెలియదు. కులగణన కోసం దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పోరాటం చేశారు. ఆయన కోరిక మేరకు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కులగణన చేపట్టారు. అలాంటిది ఇప్పుడు బీసీలపై కవిత ప్రేమ ఒలకబోస్తున్నారు." అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్కతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్: మంత్రుల పర్యటనలో మళ్లీ బయటపడ్డ విభేదాలు



**కరీంనగర్:** జిల్లాలో మంత్రుల పర్యటనలో మళ్లీ విభేదాలు బయటపడ్డాయి. మానకొండూరు నియోజకవర్గం గట్టుదుద్దెనపల్లి సహకార సంఘం నూతన భవన ప్రారంభోత్సవంలో ఫ్లెక్సీల విషయంలో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావువి తప్ప.. వేదికపైనున్న ఫ్లెక్సీపై మంత్రి అడ్లూరి ఫోటో కనిపించలేదు. గత క్యాబినెట్ విస్తరణతో విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. తనకు మంత్రి పదవి దక్కుతుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆశపడి భంగపడ్డ సంగతి తెలిసిందే. అడ్లూరికి మంత్రి పదవి దక్కడంతో కవ్వంపల్లి అలిగారు. ఆ ప్రభావమే ఇవాళ ప్రోటోకాల్ వివాదానికి కారణమనే చర్చ జరుగుతోంది.

**స్కూటీని ఢీకొట్టిన మంత్రుల కాన్వాయ్**

శంకరపట్నంలో ప్రజాపాలన మీటింగ్ ముగించుకొని వెళ్తున్న మంత్రుల కాన్వాయ్ స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో? కేశపట్నం గ్రామానికి చెందిన సల్ల వెంకటికి స్వల్ప గాయాలయ్యాయి. కాన్వాయ్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, పీఆర్వోలు ఉన్నారు.

## సంపాదకీయం

# సుంకాలు... శాపనార్థాలు!

రాక తప్పదనుకుంటున్న ముప్పు ముంగిట్లోకొచ్చింది. అమెరికా అధ్యక్షపీఠం అధిష్ఠించింది మొదలు నిలకడలేనితనంతో, పొంతనలేని వ్యాఖ్యలతో మిత్రుల్ని, వ్యతిరేకుల్ని కూడా సమానంగా ఇరకాటంలో పడేస్తున్న డోనాల్డ్ ట్రంప్... గతంలో హెచ్చరించినట్టే సుంకాల మోత మోగించారు. శుక్రవారం నుంచి భారత్ నుంచి వచ్చే సరుకులపై 25 శాతం సుంకాలు విధిస్తామని, ఇవిగాక రష్యా నుంచి ముడిచమురు, రక్షణ సామగ్రి కొంటున్నందుకు అదనంగా జరి మానా ఉంటుందని ప్రకటించారు. అది ఎంత శాతమో చెప్పకపోయినా రష్యాతో వాణిజ్యం సాగించే భారత్, చైనాలపై 500 శాతం వరకూ అదనపు సుంకాలుంటాయని ఆయన లోగడ ప్రకటించారు. కనుక ఈ సుంకాల కన్నా జరిమానా వాటాయే ఎక్కువుంటుందని అంచనా వేయొచ్చు. తన ఆదేశాలను ఔదలదాల్చనందుకు మన ఆర్థిక వ్యవస్థను 'మృత ఆర్థిక వ్యవస్థ'గా దూషించారు. అనాల్సిన వన్నీ అన్నాక 'ఇంకా భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం' అని ముక్తాయించారు. ఆయన హుకుం అమలైతే వస్త్రాలు, రొయ్యలు, ఆభర ణాలు, వజ్రాలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, ఆ రంగాల్లో ఉపాధి దెబ్బతింటుందనీ నిపుణుల అంచనా. ఈ రంగాల్లో 8,700 కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులుంటున్నాయి. ఈ ఏడాది జీడీపీ 6.5 శాతానికి మించి వుండొచ్చని అంచనాలున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అది బాగా తగ్గవచ్చంటున్నారు. ట్రంప్‌కు దౌత్య మర్యాదల సంగతి అటుంచి వ్యక్తిగా ఎలా మెలగాలో కూడా తెలియదు. బహిరంగ బెదిరింపులకు దిగటం, అన్యాయమని అందరికీ తెలిసేలా ప్రవర్తించటం ఆయన నైజం. బ్రెజిల్ సంగతే తీసుకుంటే అక్కడ ఆ మధ్య అధికారం కోల్పోయిన బోల్సోనారో ఆయ నకు ఇష్టుడు. కనుక అతనిపైవున్న నేరారోపణలు ఉపసంహరించి వదిలేయమని తాఖీదు పంపారు. అంగీకరించనందుకు అదనపు సుంకాలు విధించారు. దేశాలకు సార్వభౌమత్వం ఉంటుందనీ, దానికి లోబడి సంబంధాలు నెరపాలనీ ఆయన భావించరు. వాణిజ్య ఒప్పందాలు సాకారం కావాలంటే వాటిని కుదుర్చుకోదల్చుకున్న రెండు పక్షాలకూ పరస్పర విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఓపిగ్గా చర్చించాలి. బ్రిటన్‌తో మనకు ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు ఉదాహరణ. దాదాపు మూడేళ్లపాటు ఆ ఒప్పందంపై చర్చలు సాగాయి. ఒప్పందం అన్నాక ఇచ్చిపుచ్చుకోవడా లుంటాయి. 'మేం పుచ్చుకుంటాం... ఇవ్వం' అంటున్నారు. 'మాతో ఒప్పందానికి భారత్ సుముఖంగా వుంది... ఇక సంతకాలే తరువాయి' అంటూ చాన్నాళ్ల క్రితమే మన ప్రభుత్వం తరఫున తానే ప్రకటించారు. ట్రంప్ ఆగ్రహావేశాలకు వేరే కారణాలున్నాయి. మన సాగు, పాడి రంగాలను పరిరక్షించేందుకు అమెరికా నుంచి వచ్చే ఆ ఉత్పత్తులపై మన దేశం అధిక సుంకాలు విధిస్తోంది. ఇందులో సహేతుకత ఉంది. అమెరికాలో ఆ రంగాలకు భారీ సబ్సిడీలుంటాయి. దాంతో తమ ఉత్పత్తుల్ని వేరే దేశాల్లో కారుచౌకగా అమ్ముకోవటానికి వీలుంటుంది. అమెరికాతో పోలిస్తే మన సబ్సిడీలు చాలా తక్కువ. అవి రైతులకు లాభదాయకం కాకపోగా, ఆ రెండు రంగాల్లోనూ వ్యయం విపరీ తంగా పెరిగింది. రైతులు అధిక వడ్డీకి బయట అప్పులు చే యాల్సి వస్తోంది. తీరా గిట్టుబాటు ధర లభించక, అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ట్రంప్ ఒత్తిడి చేస్తున్నట్టు అధిక సుంకాలు తొలగిస్తే ఈ సంక్షోభం మరింత పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆసరాగా ఉన్న ఆ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చేరినప్పుడే మన పాలకులు నిక్కచ్చిగా ఉండాల్సింది. కానీ దాటవేత ధోరణి ప్రదర్శించారు. రష్యాతో వాణిజ్యంపైనా ఇంతే. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నట్టు ఉంటే వేరుగా ఉండేది. కానీ మన దేశం వారి ఆదేశాలు పాటించింది. 2009%-%13 మధ్య మన ఆయుధ కొనుగోళ్లలో రష్యా వాటా 76 శాతం. అదిప్పుడు 36 శాతానికి పడిపోయింది. దీన్ని ఆపేయాలని, తన ఎఫ్%-%35 యుద్ధ విమానాలు, ఎంక్యూ%-%9బి డ్రోన్లు, పీ%-%81 సాగర ప్రాంత గస్తీ విమానాలు కొనితీరాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. నిజానికి భారత్‌కు ఆయుధ అమ్మకాలపై 1960 ప్రాంతాల్లో అమెరికా నిషేధం విధించబట్టే రష్యాపై ఆధారపడటం పెరిగింది. ముడి చమురు విషయానికొస్తే మొన్న ఫిబ్రవరికి రష్యా నుంచి కొనుగోళ్లు 25 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో అమెరికా నుంచి కొనుగోళ్లు వంద శాతం పెరిగాయి. తన అంధభక్త గణాన్ని సంతృప్తిపరచటం కోసం, ఓటుబ్యాంకు పెంచుకోవటం కోసం ట్రంప్ దశాబ్దాల తరబడి ఎంతో ఓపిగ్గా నిర్మించుకుంటూ వచ్చిన ఇరు దేశాల సంబంధాలపైనా గొడ్డలి వేటు వేశారు. దీని పర్యవ సానాలు మనపై ఉన్నట్టే, అమెరికాపైనా ఉంటాయి. ఆయన ధోరణి మారకపోతే మన ఆర్థిక వ్యవస్థ మాటేమోగానీ... అమెరికా ఆర్థిక వ్యవస్థ 'మృతప్రాయం' కావటం ఖాయం.

# సహస్ర వృత్తుల సమస్త చిత్రం





తలచుకోగానే ఎవరైనా కళ్లబడితే వారికి 'నిండు నూరేళ్ళు' అంటాం. అట్లా కాపు రాజయ్యకి నిండు ఆయుర్దాయం నేటికి నిండినదేమీ కాదు, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనే వారి యాది సంపూర్ణం. శతాయువు మాత్రమే కాదు, వారు అనునిత్యం చిరంజీవి. అయితే ఇక ముందు వారి మరో అంకం సాగనుంది. అదే ఈ వ్యాసం సారాంశం. ఎవరైతే తమ గడుల్లో బలవంతంగా బతుకమ్మ ఆడించారో వారే బతుకమ్మ ఆడే స్థితి తెలంగాణ ఉద్యమం తేనే తెచ్చింది. వాళ్ళ మెడలు వంచి బతుకమ్మను, బోనాలను నెత్తిమీద పెట్టుకునేలా చేయనే చేసింది. అంతేకాదు, సకల జనుల సమిష్టి చేతనలోకి మన సాంస్కృతిక ఆనవాళ్ళు బలీయమై, ఉద్యమ ?సోయిలోకి వచ్చేసరికి మళ్ళీ సజీవ స్మృతిలోకి వచ్చి చేరిన రెండే రెండు బొమ్మలు, రాజయ్య గీసినవే. ఒకటి%-% సద్దుల బతుకమ్మ, రెండు%-% బోనాలు, ఈ రెండు బొమ్మలు రాష్ట్ర పండుగలుగా అయ్యేనాటికి ఎంతో ముందు, అనేక దశాబ్దాల క్రితమే వారు ఆ ఉత్సవాలను అపురూపంగా పదిలపరిచారు. చిత్రమేమిటంటే, 'ఫక్తు రాజకీయాల దశ' పోయి 'ప్రజా పాలన' అని మూడో దఫా ప్రభుత్వం వచ్చేనాటికి తెలంగాణ తల్లి చేతుల్లో బతుకమ్మ మాయం అయి ఉండొచ్చు గాక. కానీ, ఆయన చేసిన పని అంతకుముందే పరిసమాప్తి అయింది. అవును, వారు చిత్రించి పెట్టిన ఆ రెండు బొమ్మలు చేయవలసిన పని చేశాయి. ఇప్పుడు మిగితావి కూడా బయలుపడతాయి. అదే శత జయంతి ఆన. హైదరాబాద్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కాపు రాజయ్య శత జయంతి ఉత్సవ సందర్భంగా కళా ప్రదర్శన ప్రారంభం. ఆగస్టు పది వరకూ ఉంటుంది. ఈ ప్రదర్శనలో బహుశా అనేక చిత్రాలు నూతన అంకురానికి ప్రేరేపణ ఇస్తాయనే నమ్ముతాను నేను. అవును, రాజయ్య సబ్బండ వర్ణాల చిత్రకారులు. వారు పండుగలు, పబ్బాలను మాత్రమే చిత్రించలేదు. నేడు బీసీ కుల గణన ద్వారా మొదటిసారిగా దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రజగణన జరిగే తరుణం ఆసన్నమయ్యే సరికి వారు అసలైన ఉత్సవ రథాన్ని మన ముందుకు చేర్చనే చేర్చారు. ఆయన తీరొక్క కులాన్ని, వారి వ్యావృత్తులతో కూడి, కడు సుందరంగా ఎప్పుడో చిత్రించి ఉన్నారు. ఇకముందు వారి అన్ని చిత్రాలూ ఊరేగక మానవు. వెలికి తీయవలసిన సందర్భం ఇది. ఒక్క మాటలో భారతదేశ చిత్రకళా మండలంలోకి ఒకనాడు పరిపుష్టంగా తులతూగిన తెలంగాణ గ్రామాన్ని, అందలి మెజారిటీ కుల సముదాయాలను కాపు రాజయ్య ప్రతిక్షేపించి చూపినంత ఘనంగా మరొకరు చేయలేదు. వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలను ఉపరితల మానకంగా వేయలేదు. ఆయా వృత్తిదారులను వారి పనిపాటలే రక్తమాంసాలతో తమవైన అచ్చట్లు ముచ్చట్లతో తమవైన అలంకారాలతో ఒక కోలాటంగా చిత్రించి పెట్టారు. నేడు వాటిని చూడటం అంటే వాంఛితంగా నైరూప్యం చేసిన మెజారిటీ ప్రజల గ్రామీణ జీవన ఉత్సవాన్ని తిరిగి వాస్తవికంగా దర్శించడమే. అదే ఇప్పటి కవి సమయం లేదా చిత్రకళా పునరుజ్జీవన సందర్భం. అనేకులకు వారి బతుకమ్మ, బోనాలతో పాటు రాజయ్య గీసిన రాధాకృష్ణుల చిత్రం తెలుసు. చాలామందికి తాటి చెట్టు ఎక్కుతున్న గౌడ్ తాలూకు 'రిస్కీ లైఫ్' తెలుసు. కానీ, వారి కాన్వాసు పెద్దది. అందులో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, బెస్త, స్వర్ణకారి, మేదరి, పద్మశాలీ, వడ్డెరలు, నకాషీలే కాదు, యాదవులు, దూదేకులు, రజకులు ఎందరో ఉన్నారు. పరమాత్మ, జీవాత్మలతో సహా ఇంకా ఎన్నో చిత్రించారు. నిజానికి వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నంగా చూపింది 'కళ'ను. అవును. కళే ఒక్కో కులానికి ఉన్న బహుజన ప్రజల అసలైన విద్యా ఉద్యోగ ఔపాధిక సంస్కృతి అని, అదే స్వరాజ్యం అని ఆయన చిత్రించారు. అదే రాజయ్య రాజరికం. నిజానికి బహుజన సమాజాన్ని, ఒక్కో సముదాయంగా తరతరాలుగా వారు చేపట్టి అభివృద్ధి చేసిన పనులను 'వృత్తులు' అనే చాలా మంది భావించారు. వాటిని 'హస్తకళలు' అనే మాట్లాడారు. కానీ రాజయ్య తన లలిత కళలో ఒక్కో కులాన్ని గొప్ప జీవకళగా అభివ్యక్తం చేసి చూపారు. ఒకరి చేతుల్లో ఒకరు చేయుంచి ఊరు ఉమ్మడిగా సకల కులాల సమ్మేళనంగా, తీరొక్క మనుషుల సమిష్టి జీవన గ్రామంగా ఆయన దేనికదే ఒక బొమ్మగా చిత్రించి పెట్టారు. అదే వారి 'కళా భవనం'. మరో మాటలో ఆయన గ్రామాన్ని తన జానపద చిత్తమూ చిత్రంతో పల్లకీ ఎక్కేలా చేశారు. ఆ బోయలే అందులో ఊరేగేలా చిత్రించారు. ధ్వంసం కాకముందరి గ్రామాన్ని, మనం కోల్పోయిన గ్రామ పునాదిని, అందలి నాగరికతలను వారు చూపినంత విశిష్టంగా ఇంతటి వైవిధ్యంతో దేశంలోనే మరే చిత్రకారుడూ చిత్రించలేదు. అందువల్లే రాజయ్య శత జయంతి ఉత్సవం ఒక్క తెలంగాణకు, తెలుగు రాష్టాలకు పరిమితం కారాదు, దేశంలోని బహుళ ప్రజానీకపు బతుకులకు ఈ వేడుక పునరుజ్జీవన కానుక. ఒక ఎరుక. గణన. అందుకే సరికొత్తగా అనడం, వారి కళ సహస్ర వృత్తుల సమస్త చిహ్నం అని. అది ఒకనాడు కేవలం బతుకమ్మ బొమ్మగానే కానవచ్చింది. కానీ నేడు వారి శత జయంతి సమయానికి, ఒక్కో కులానికి చెందిన వారి బొమ్మలన్నీ తీరొక్క పూల వంటి ఒక సాంస్కృతిక సమ్మేళనంగా, ఒక గణనీయమైన వైవిధ్యంగా మన ముందకు వచ్చాయని. అదే దేనికదే నిజమైన 'బతుకమ్మ'. విభిన్న పండుగగా చూడాలి. ఇక వారి ఒక్కో బొమ్మను లెక్కించి చూడాలి. అదే వారికి మనమిచ్చే ఘనమైన నీరాజనం

# ఫిరాయింపుల జాడ్యం ఆగేనా?!



చట్టాలు కాగితాలకూ... ఆదర్శాలు ఉపన్యాసాలకూ పరిమితమవుతూ రాజ్యాంగ విలువలకు గ్రహణం పడుతున్న వేళ సర్వోన్నత న్యాయస్థానం ఒక విలువైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలంటూ తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను ఆదేశించింది. అదే సమయంలో అటువంటి ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని తెలియజేసింది. పదో షెడ్యూల్ 6(1) పేరా చెప్తున్నదాని ప్రకారం ఇలాంటి అంశాలపై నిర్ణయం తీసుకునేటప్పుడు స్పీకర్ ఒక ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తున్నట్టేనని, అందువల్ల రాజ్యాంగ అధికరణలు 226, 227 ప్రకారం హైకోర్టులూ, 136 అధికరణ ప్రకారం సుప్రీంకోర్టూ స్పీకర్ చర్యల్ని సమీక్షించవచ్చని ధర్మాసనం చెప్పటం విశేషం. ఈ విషయంలో 122, 212 అధికరణల కింద స్పీకర్లకు రాజ్యాంగపరమైన రక్షణ ఉండబోదని కూడా తేల్చింది.

అసెంబ్లీలు మొదలుకొని పార్లమెంటు వరకూ ఫిరాయింపుల జాడ్యం ఇటీవలి కాలంలో బాగా ముదిరింది. కమ్యూనిస్టులు, వైఎస్సార్ కాంగ్రెస్ వంటి ఒకటి రెండు పక్షాలూ తప్ప ఈ జాడ్యానికి దూరంగా ఉన్న పార్టీలు అతి స్వల్పం. స్వల్ప మెజారిటీతో గద్దెకెక్కినా, సంఖ్యాబలానికి అంతో ఇంతో తక్కువున్నా ఫిరాయింపుల్ని ప్రోత్సహించటం అలవాటైపోయిం ది. రాజీవ్ గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 1985లో ఫిరాయింపుల నిరోధక చట్టం అమల్లోకొచ్చింది. అయితే ఆచరణలో అది ప్రభావవంతంగా లేదని గ్రహించి 2003లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉండగా 91వ రాజ్యాంగ సవరణ ద్వారా దాన్ని పటిష్ఠపరిచారు. చిత్రమేమంటే దేశంలో మూడొంతుల ముప్పాతిక ఫిరాయింపులకు ఈ రెండు పార్టీలే కారణం. అందుకు మణిపూర్ మొదలుకొని కర్ణాటక, మహారాష్ట్రల వరకూ ఎన్నయినా ఉదాహరణలు చూపించొచ్చు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన కేసు తెలంగాణలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యే లకు సంబంధించింది. ఆ ఫిరాయింపుల్ని సవాలు చేసిన బీఆర్ఎస్, అధికారంలో ఉండగా తానూ అదే పని చేసింది. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ దిగజారుడు తనాన్ని ప్రోత్సహించటంలో ఆరితేరినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయాక తెలంగాణలో తన పార్టీ తరఫున నెగ్గినవారిని పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులిచ్చా రని ఆవేశంతో రెచ్చిపోయి మాట్లాడిన బాబు... ఒకటి రెండు నెలలయ్యేసరికి ఏపీలో తానూ అదే పని నిస్సిగ్గుగా చేశారు. అప్పట్లో వైఎస్సార్ కాంగ్రెస్ తరఫున నెగ్గిన 23 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి వారిలో నలుగురికి మంత్రి పదవులు కట్టబెట్టారు. ఈమధ్య వైఎస్సార్ కాంగ్రె స్‌కు చెందిన రాజ్యసభ, శాసనమండలి సభ్యులు కొందరిని లోబ ర్చుకుని పార్టీకీ, చట్ట సభల సభ్యత్వానికీ రాజీనామా చేయిం చారు. విలువల గురించి అతిగా మాట్లాడే అలవాటున్న బీజేపీ ఇందుకు తోడ్పడటమేకాక... తానూ లాభపడింది. ఏపీ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్ సంస్థల్లో ప్రజాస్వామ్యం ఎలా ఖూనీ అవుతున్నదో అందరూ గమనిస్తూనే ఉన్నారు. చట్టసభలను కేవలం శాసనాలు చేసే వేదికలుగా మాత్రమే పరిగణించటం సరికాదు. అయి దేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు, వారి ఆకాంక్షలు ఆ చట్టసభల పనితీరులో ప్రతిఫలించాలి. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శప్రాయులుగా ఉండాలి. అధికారం వచ్చింది మొదలు ప్రతిపక్షాన్ని బలహీనపరచటం ఎలా, కక్ష తీర్చుకోవటం ఎలా అనే అంశాలే నిత్యకృత్యమైతే అందువల్ల అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుంది. ఈ విషయంలో సభాధ్య క్షుల పాత్ర ఎంతో కీలకమైనది. వారు తటస్థంగా, సమర్థంగా వ్యవహరిస్తే చాలావరకూ ఈ జాడ్యం పోతుంది. చట్టసభల ఔన్నత్యం పెరుగుతుంది. చాలా సందర్భాల్లో వారు పాలకపక్షాలకు అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు. పార్లమెంటు మొదలుకొని అసెంబ్లీల వరకూ సమా వేశాల ప్రత్యక్ష ప్రసారాలు అందుబాటులో కొచ్చాయి గనుక ఇప్పుడేదీ రహస్యం కాదు. అధ్యక్ష స్థానంలో ఉన్నవారి వ్యవహార శైలి ఎలా ఉంటున్నదో అందరూ ఆ క్షణంలోనే పసిగడుతున్నారు. సభాధ్యక్షులు తలుచుకుంటే ఫిరాయింపుల సమస్య పరిష్కారం పెద్ద కష్టం కాదు. కానీ అది సజావుగా సాగటం లేదు. 2014లో తమ పార్టీ నుంచి ఫిరాయించినవారిపై అటు లోక్‌సభ లోనూ, ఇటు అసెంబ్లీలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ ఫిర్యాదు చేస్తే రెండు చోట్లా స్పందన ఒకేలా ఉంది. ఆ చట్టసభల గడువు ముగిసే సమ యానికి కూడా స్పీకర్లు నిర్ణయం ప్రకటించలేక పోయారు. ఇలాంటి పరిస్థితులు న్నప్పుడు రాజ్యాంగ న్యాయస్థానాలు కళ్లు మూసుకుని ఉండ గలవా? ఫిరాయింపుదార్లపై చర్య తీసుకునే విషయంలో స్పీకర్లకున్న నిర్ణయాధికారాన్ని పార్లమెంటు సమీక్షిస్తే మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ ఆ చట్టంలోని లొసుగులతో అందరూ లాభపడుతున్నప్పుడు దీన్ని ఆశించటం అత్యాశేనేమో!

# వెంకట్ రెడ్డినగర్ లో కురుమ సంఘం భవనంను ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు03(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లోని అదివారం వెంకట్ రెడ్డి నగర్ లో కురుమ సంఘం భవనంను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకార అరుణ్ పటేల్,కురుమసంఘం అధ్యక్షులు అల్లం కొమురయ్య,ప్రధాన కార్యదర్శి వనకల్ల వెంకటేష్ కోశాధికారి చేవెల్లి కిషోర్,చెవళ్ళ మల్లయ్య గుమ్మల కొమురయ్య,దొడ్డి కొమురయ్య, కొయ్యడ మల్లేష్,దొడ్డి వెంకటయ్య,దొడ్డి సిద్దిమల్లేష్ అల్లం నర్సింహా,ఒగ్గు రత్నయ్య,పల్ల మహేందర్ గుడుగుంట్ల శ్రీశైలం గుడుగుంట్ల చందు బాను భాస్కర్,బంటు సందీప్ గుడుగుంట్ల వెంకటేష్ గుముల నారాయణ వానకల్ల కొమురయ్య,పల్ల బాలయ్య గుముల అశోక్,ఒగ్గు జంగయ్య గుడుగుంట్ల జంగయ్య గొల్ల కొమురయ్య గోటికే రామకృష్ణ గోటికే సత్తయ్య గుడుగుంట్ల యాదయ్య గడ్డం రమేష్ వడ్డెపెల్లి స్వామి,దొడ్డి ముత్యాలు మద మహేష్ కురుమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీల వాటా కోసం బహుజన రాజ్యం ఏర్పాటు కోసం పండుగ సాయన్న చేసిన కృషి మరువలేనిది

**ఘనంగా రామంతపూర్ లో పండుగ సాయన్న జయంతి..**
**రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిసరి శంకర్**



**ఉప్పల్,ఆగస్టు 03(సూర్యరేఖ)** తెలంగాణ రాబిన్ హుడ్,ప్రజల వీరుడు,పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న జయంతిని రామంతపూర్ లో అంగరంగ వైభవంగా రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిసరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘంతో పాటు వివిధ కుల సంఘాలు నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు, వెంకట్ రెడ్డినగర్ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్,అధ్యక్షుడు గడ్డం సాయికిరణ్ రాష్ట్ర బిజెపి,ఓబిసి అధికార ప్రతినిధి వి.సోమశేఖర్ గౌడ్, సంఘం సభ్యులు, నల్ల పోచమ్మ దేవాలయ అధ్యక్షుడు ఆవుల సుధాకర్ బిజెపి హబ్సిగూడ డివిజన్ జనరల్ సెక్రెటరీ చెల్లోజా ఎల్లా చారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ. పండుగ సాయన్న పోరాటం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారం లో బీసీలకు న్యాయమైన వాటా కోసం సాగిన పోరాటమని పేర్కొనడం జరిగింది. అంతేకా కుండా బీసీలకు బహుజనులకు రాజ్యాధికారంకు అడుగులు వేయాలన్నదే పండుగ సాయన్న లక్ష్యమని తెలిపారు. రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకర్ మాట్లాడుతూ. ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను ప్రశ్నిస్తూ బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి పండుగ సాయన్న ప్రయత్నించా డని తెలిపారు.స్థానిక భూస్వాములను దొరలను దోచుకొని ఆ సొమ్మును పేద ప్రజలకు పంచాడని తెలిపారు .కార్యక్రమంలో రామంత పూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక అధ్యక్షుడు కొంపల్లి ఉపేందర్ అడ్వైజర్ సురేష్ కనకయ్య ప్రెసిడెంట్ కే.చంద్రకాంత్ మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శి కల్మకాల లింగం ట్రెజరర్ సంఘం సభ్యులు ప్రవీణ్ కుమార్ కృష్ణ,గడ్డం నరసింహ,విజయ్ భాస్కర్ శశి నరసింహ రాము అన్వేష్ మహేందర్ గంగపుత్ర సంఘం నుండి పారుపల్లి హనుమంతరావు,వెంకట సాయి,గౌడ సంఘం నుండి అనిల్ గౌడ్,సుధాగాని మల్లేష్ గౌడ్,నరేష్ గౌడ్,వినయ్ గౌడ్,మున్నూరు కాపు సంఘం నుండి తోట శ్రీనివాస్,యాడ ఉపేందర్, బిల్లా కంటి చిన్న యాదయ్య,రెడ్డి సంఘం నుంచి ఎండపల్లి సుదర్శన్ రెడ్డి,రజక సంఘం నుంచి శ్రీనివాస్,నర్సింగ్,పద్మశాలి సంఘం నుంచి శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ బాలాజీ మందిర వార్షిక బ్రహ్మోత్సవాలల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు03(సూర్యరేఖ)** నాంపల్లి నియోజకవర్గం అసిఫ్ నగర్ లోని దైభాగ్ ప్రాంతంలోని శ్రీహనుమాన్ బాలాజీ మందిరములో స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సం.శ్రావణ మాస శుద్ధ నవమి ఆదివారం17వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి,సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు గంగపురం కిషన్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ,లు హాజరై వారి చేతుల మీదుగా పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులైనారు. ఆలయకమిటీ అధ్యక్షులు పి.సత్యం చారి ప్.కార్యదర్శి బి రమేష్ కుమార్, సహకార్యదర్శి దాస శ్రీనివాస్,కోశాధికారి సామల శ్రీనివాస్, బ్రహ్మోత్సవ ఉత్సవ అధ్యక్షులు గౌరిగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,దేవర వంశీ ఆలయ మర్యాదతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం..

**రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం..**
**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి,ఆగస్టు03(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో బిపాజిటివ్ రక్తం అవసరం కావడంతో సహకార బ్యాంకులో సహాయ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి కేంద్రానికి చెందిన లింగయ్యగారి సాయిప్రణీత్ గౌడ్ మానవత దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని,ప్రతిరోజు 30 మిలియన్ల రక్తాన్ని వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. 2007లో ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం ప్రారంభించిన రక్తదాన కార్యక్రమాలు నేటికీ రాష్ట్రమంతా విస్తరించి ప్రతిరోజు ఐదు నుండి పదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.రక్త దాతలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎలాంటి సంబంధం లేకపోయినా రక్తసంబంధంతో ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు,రక్తదానం చేసిన సాయి ప్రణీత్ కి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ లింగయ్యగారి మహేందర్ గౌడ్,లు పాల్గొనడం జరిగింది.

## చేనేతపై ఆధారపడింది ఐదు కోట్ల మంది జీవిస్తున్నారు.

**చేనేత కార్మికులకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి...**
**ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి వృత్తిని కాపాడాల్సిన అవసరం ప్రతి పౌరుడుపై ఉంది..**
**గున్నాల రంగారెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 03(సూర్యరేఖ)** భారతదేశంలో అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగమేనని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి అన్నారు.నారాయణగూడ పద్మశాలిభవన్ లో వివర్స్ వెల్ఫే ట్రస్ట్,టిపిపీఎస్ మహిళా విభాగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హ్యాండ్లూమ్ ఎక్స్పో ఎగ్జిబిషన్,శిల్పారామంలో నిర్వహిస్తున్న చేనేత వారోత్సవాలను సందర్శించారు.ఈ సందర్భంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత రంగానిది కీలక పాత్ర అని,అటువంటి చేనేత పరిశ్రమకు దురదృష్టవశాత్తు అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి వృత్తిని కాపాడాల్సిన అవసరం ప్రతి పౌరుడుపై ఉందని నినదించారు.ఇలాంటి ప్రదర్శనలలో కొనుగోలు చేస్తే ఈ ఉత్పత్తులని సమాజానికి అందించే చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని చేనేతన్నలు స్వయంగా తయారుచేసిన చేనేత వస్త్రాలను అతి తక్కువ ధరలో ఈ ఎక్స్పోలో విక్రయిస్తున్నారని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గున్నాల రంగారెడ్డి కోరారు.మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాల్సిన అవసరం మహిళలపై ఉందని, చేనేత వస్త్రాలు పర్యావరణాన్ని పర్యావరణాన్ని కాపాడడంలో ఎంతో కృషి చేస్తాయని ఈ సందర్భంగా ప్రజలకు గున్నాల రంగారెడ్డి గుర్తు చేశారు.

# అభివృద్ధిపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా




**చిల్కానగర్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..**
**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు03(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ సమగ్రాభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా విశేష కృషి చేస్తున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో రూ.1 కోటి 7 లక్షల 50 వేల వ్యయంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,ల తో కలిసి ఆదివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.కళ్యాణ్ పురిలోని ఇందిరానగర్,జాహిద్ నగర్ బీరప్పగడ్డలో భూగర్భ డ్రైనేజీ పనులు,ఈస్ట్ కళ్యాణపురిలో బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్ వర్క్ పనులకు,రాఘవేంద్ర నగర్ కాలనీ,చిల్కానగర్ బొడ్రాయి వెనకాల వీధిలో సిసి రోడ్ల పనులకు,చిలుకానగర్ మరల మైసమ్మ ఆలయం వద్ద స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధితో ఆదర్శంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని, ఆ దిశగా పనిచేస్తున్నానని వెల్లడించారు. చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని వివరించారు. డివిజన్ ను అభివృద్ధిలో ముందంజలో నిలుపుతానని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై బస్తీలలో మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ. చిల్కానగర్ డివిజన్లో గత నాలుగున్నర సంవత్సరాలలో సుమారు రూ.98 కోట్లలతో అభివృద్ధి పనులు జరిగాయని,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి చిల్కానగర్ డివిజన్ కి ఎనలేని నిధులు వస్తున్నాయని చిలుకానగర్ డివిజన్ పట్ల వారు ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఈ.వెన్నెలగౌడ్ ఏ.ఈ. రాధిక, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉరుకుల పరుగుల జీవితానికి యోగ వ్యాయామం ఎంతో అవసరం




**నిజాంపేట,ఆగస్టు03(సూర్యరేఖ)** ఆరోగ్యవంతమైన జీవితానికి వ్యాయామంతో పాటు యోగ ఎంతో అవసరమని యోగా శిక్షకులు గుడ్ల శ్రీకాంత్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్ లో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులకు ఆదివారం రామాయంపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అలోవెరా జ్యూస్,లయన్స్ క్లబ్ కార్యదర్శి జీడి తిరుపతిగౌడ్ సహకారం తో డ్రై ఫ్రూట్స్ మొలకలను అందించారు.ఉరుకుల పరుగుల జీవితాలలో ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వ్యాయామం యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.రోజు తినే ఆహారం కాకుండా ఆరోగ్యవంతమైన డ్రై ఫ్రూట్స్ మొలకలను తిన్నట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని,ప్రతి ఆదివారం ఓపెన్ జిమ్ లో దాతల సహకారంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి జిపి.స్వామి, లయన్స్ క్లబ్స్ మెంబర్ నాయిని వెంకటేశం,బట్ట మహేష్,చీకోటి వెంకటేశం జీడి యాద గౌడ్ చంద్రకాంత్ గౌడ్ బజార్ శ్రీనివాస్ గౌడ్,వినయ్ గౌడ్,ప్రశాంత్ గౌడ్ రంజిత్ గౌడ్ తిరుపతి నాగరాజు, బాల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పెర్మనెంట్,కాంట్రాక్ట్ కార్మికులకు 40 శాతం లాభాల వాటా తేదీని వెంటనే.ప్రకటించాలి

**సిఅండ్ ఎండికి వినతి పత్రం అందించిన**
**టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మనిరామ్ సింగ్**



**బెల్లంపల్లి,ఆగస్టు03(సూర్యరేఖ)** సింగరేణి ప్రగతి కి కార్మికులు పునాదులుగా నిలుస్తున్న సింగరేణి ఉద్యోగులు 72 మిలియన్ టన్నుల లక్ష్యానికి 69.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 96 శాతం టార్గెట్ ను చేరుకొని రికార్డుస్థాయి డిస్పాచ్ ను నమోదు చేశారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి కార్మికులకు లాభాల వాటపై తక్షణమే ప్రకటన చేయాలని 40 శాతం లాభాల్లో బాగా స్వామ్య వాటాను కార్మికులకు,కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించి చెల్లించే తేదీని ఖరారు చేయాలని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టిఎన్ టియుసి నాయకులు సింగరేణి సి అండ్ ఎండికి విజ్ఞప్తి చేశారు.అలాగే నూతన ట్రాన్స్ఫర్ పాలసీ రద్దు,సొంత ఇంటి పథకం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి లేదా పర్మినెంట్ చేయాలి నూతన బొగ్గు గనులను వెం టనే ప్రారంభించాలని యువతకు ఉద్యోగ అవకా శాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోస్ ప్రధాన కార్యదర్శి టి.మని రామ్ సింగ్, ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి జీడికే టిడిపి కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ బొల్లు మల్లయ్య, టి.స్వామి,తదితరులు పాల్గొన్నారు.


## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు03(సూర్యరేఖ)** మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధి లోని రాజీవ్ నగర్ లో జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమ్మవార్ల ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,గొల్లురి అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరీ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 33వ వార్డులో నీళ్ల సమస్యను పరిష్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోలు శ్రీనివాస్





**బెల్లంపల్లి,ఆగస్టు03 (సూర్యరేఖ)** బెల్లంపల్లి లో మిషన్ భగీరథ నీటి సరఫరా వారం రోజులు సరఫరా రాకపోవడంతో నీళ్లుగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.33వ వార్డు ప్రజలు తాజా మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ దృష్టికి వెంటనే వారు మున్సిపల్ కమిషనర్ రమేష్ తో ప్రజల ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన కమిషనర్ ఆదివారం 33 వ వార్డుకు టాంకర్ పంపించి నీటి సమస్యని తీర్చామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ తెలిపారు.తమకు ఎంతో సహాయం చేశారని దీనికి సహకరించిన కమిషనర్ రమేష్ కు మాజీ తాజా కౌన్సిలర్ పోలు ఉమాదేవి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్,లకు ఇక్కడి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ అభివృద్ధి పనులు చేస్తున్నారు.అలాగే మా 33వ వార్డుకు ఒక బోర్ సాంక్షన్ చేసి ఇక్కడున్న ప్రజల అవస్థలు తీర్చాలని,అలాగే డ్రైనేజీ సమస్యల పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు

## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ సర్కిల్ నూతన డీసీ



**రాజేంద్రనగర్,ఆగస్టు03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ నూతన కమిషనర్ సర్కిల్ అభివృద్ధికి కృషి చేయాలని,సురేందర్ రెడ్డికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ సూచించారు.నూతనంగా డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టనున్న ఆయన ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...సర్కిల్ అభివృద్ధికి నూతన కమిషనర్ కృషి చేయాలని అన్నారు.అభివృద్ధిలో ఎక్కడ తగ్గకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూపాలని తెలిపారు.ఎక్కడైనా ఏవైనా అపరిష్కృత సమస్యలు ఉంటే వాటిని గుర్తించి తన దృష్టికి తేవాలని అన్నారు.సమస్య శాశ్వత పరిష్కారానికి సహకరిస్తానని డిసికి హామీ ఇచ్చారు.

# ఘనంగా మల్లాపూర్ లో బోనాల పండుగ





అమ్మవారిని దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్టు03(సూర్యరేఖ)** శ్రావణమాస బోనాల సందర్భంగా ఆదివారం మల్లాపూర్ ఈదమ్మ అమ్మవారి దేవాలయం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,నెమలి అనిల్ కుమార్,బొంగోని ఉమేష్ గౌడ్,దంతురి రాజుగౌడ్ కోయిగూర బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి మెరుపుల బాలరాజ్ గౌడ్,పర్వతాళ్లు, బెల్లం శ్రీనివాస్ సోనీ రాంపల్లిసాయి గుడేసా సాయి టిల్లు జయంత్ వినేష్,విక్కీ,ఆలయ కమిటీ సభ్యులు అచ్చగౌని శంకర్ గౌడ్,తీగుల్లా శ్రీనివాస్ యాదగిరి సతీష్ దేవాలయ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ను ప్రారంభించిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు 03(సూర్యరేఖ)**ఉప్పల్ శాంతినగర్ లోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,లు హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ కాలనీవాసులతో కలిసి ఆలయ కమాన్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మన్నే సిద్ధిరాములు ముఖ్య సలహాదారులు కావాలి శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ ఏ.వి.డి.రవేంద్రన్ నడికుడి భాస్కర్ అధ్యక్షులు పబ్బతి వేంకటేష్, ఉపాధ్యక్షులు కొండం రావేందర్ రెడ్డి,తన్నీరు కొండల్ రావు కోశాధికారి చిన్నరాజు ప్రేమ్ కుమార్,ప్రధాన కార్యదర్శి బాదే ఆంజనేయులు సహాయ కార్యదర్శి బచ్చ నర్సింహా,సంబరం శివకుమార్, కార్యనిర్వాహన కార్యదర్శి అంబంటి సందీప్, గాదెగోని అజయ్ గువ్వల భరత్ కుమార్ ఆలయ అర్చకులు శ్రీమాన్ రాఘవేంద్ర చార్యులు వల్లపు సాయి కుమార్,ఈగ అంజన్న తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,పసల లూకాస్ సుధాకర్ నాగిరెడ్డి అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్ అల్వాలా భాస్కర్ జనగాం రామకృష్ణ కుశంగల సతీష్ లకన్ కాసోజు సత్తి,భీమ్ సేన కరుణాకర్ రెడ్డి, మౌలానా మమతా పుష్పలత మంజుల చంద్రకళ సబితా రజితమ్మ శారదా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో అనాహా డెర్మా ఆర్థో క్లినిక్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,ఆగస్టు 03 (సూర్యరేఖ)** చర్మ సంబంధిత సమస్యలు,ఆర్తో సంబంధిత సమస్యల కొరకు నాచారం ప్రధాన రహదారిపై అనహ డెర్మ్ ఆర్థో క్లినిక్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు.డాక్టర్ సుష్మ సుకృతి ఎంబిబిఎస్,ఎండి- డివిఎల్ (ఉస్మానియా),డిఎన్ బి,డ్యూయల్ బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ డి.ప్రదీప్ వర్మ,ఎంబీబీఎస్, ఎమ్మెస్ -ఆర్థో ఎఫ్ఐజేఆర్ లో కలిసి ఈ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నాచారంలో ఇలాంటి క్లినిక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సామల రఘు ప్రసాద్,సామల రంగ, శ్రీలత,బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కాలేరు జైనవీన్,కట్ట విటల్ యాదవ్ బుచ్చన్నగౌడ్, రామచందర్ సంపత్ యాదవ్ యూసుఫ్,మక్బూల్, సుగుణాకర్ రావు వాసు నరసింహ శివ చంద్రశేఖర్, ఈశ్వర్ యాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### కార్పోరేటర్ బోహిని దర్శన్.



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 03(సూర్యరేఖ)** సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జియాగూడ డివిజన్ కార్పోరేటర్ బోహిని దర్శన్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ. వర్షాకాలంలో నీటి నిల్వవల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించారు.వారాని ఒక సారి ఇళ్లలో నిల్వ ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని తెలిపారు.అలాగే నిల్వ నీటి వల్లే డెంగు,మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రజలు అస్వస్థతకు గురైయ్యే అవకాశం ఉందని,ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవలని సూచించారు.వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రతతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని,దోమల వృద్ధి నివారణ చర్యలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు

## కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్దపీట..

మంత్రి సీతక్క



**కామారెడ్డి,ఆగస్టు 03(సూర్యరేఖ)** కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు ఆదివారం బాన్సువాడ నియోజకవర్గం మోసరా చందూర్ మండల కేంద్రాలలో జనరల్ ఫంక్షనల్ తో పాటు చందూర్లో గ్రామపంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళలను గౌరవించి వారి అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆమె అన్నారు. రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తుందని ఆమె తెలియజేశారు.ఇలాంటి పథకాలు మరిన్ని చేపడతామని ఆమె వెల్లడించారు. మంత్రి సీతక్క పర్యటనలో బాన్సువాడ నియోజకవర్గంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మంత్రి సీతక్క సమక్షంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి ఇల్లు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది పోలీసులు ఇరు వర్గాలను సందయించే ప్రయత్నం చేశారు.అనంతరం గట్టి భారీ బందోబస్తు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో గ్రూపులను పక్కనపెట్టి అందరిని కలుపుకొని పోవాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్,మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు,సాయిరెడ్డి సురేష్ బాబాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నామంటే కార్యకర్తల పది సంవత్సరాల పోరాటం

**- వారి కష్ట ఫలితమే**

**- షబ్బీర్ ఆలీ**



**కామారెడ్డి,ఆగస్టు03(సూర్య రేఖ)** కార్యకర్తల కృషి,పట్టుదలతో ఈ రోజు అధికారంలో ఉన్నామని తెలంగాణ రాష్ట ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ అన్నారు.ఇప్పటి వరకు కార్యకర్తలు మా కోసం కష్టపడ్డారు,ఇప్పుడు మీకోసం తిరిగి కష్టపడి మిమ్మల్ని నాయకులుగా చేయడం మా బాధ్యత రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేసి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకుని,తెలంగాణ ప్రజల కావలసిన పథకాలను రూపొందించి అందిస్తున్నారు.వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారు.ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజా పాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర అని వ్యాఖ్యానించారు.కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొంది పార్లమెంట్ లో ఆమోదింపజేయడానికి ఈ నెల 5 వ తేదీ నుండి ఢిల్లీలో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.రాష్ట్రంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అందిస్తుంది.దాని రద్దు చేసే కుట్రలు జరిగిన కోర్టు ద్వారా దాన్ని కొనసాగిస్తున్నామన్నారు.రేవంత్ రెడ్డి నిర్వహించిన కులగనన సర్వే ద్వారా మైనార్టీలు 12 శాతానికి పైగా ఉన్నారని దీనితో ఇక మైనార్టీ రిజర్వేషన్ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా దాన్ని ఆపలేరన్నారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల ఓటు హక్కును తొలగిస్తోందని,దేశ సంపదను అంబానీ అదానీ వంటి ఉన్నత వర్గాలకు దోచిపెడుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి,లక్ష్మీ కాంతారావు,రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్,బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి,వినయ్ కుమార్ రెడ్డి,ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు





**ఉప్పల్,ఆగస్టు03 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీవిజయ దుర్గ నృత్యాలయా గురువు సత్యప్రసాద్ వెంపటి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.వన్దే వన్దే వాని భవాని,గణపతి కౌతం జయము జయము, బృందావన నిలయే నమశ్శివాయతే రామదాసు కీర్తన శివాష్టకం జతిస్వరం అన్నమాచార్య కీర్తనలు, దశావతారం జావళి ఆనంద తాండవం అంశాలను కళాకారులూ స్వేత్చా స్వతంత్ర భువన అఖిల కమల సహస్ర వైష్ణవి హాన్విత తేజస్వి జీవన, కమాలిక సాత్విక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు పై ఇంటింట ప్రచారం

**మోటూరు శ్రీకాంత్ గుప్తా**

**కామారెడ్డి,ఆగస్టు 03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం కామారెడ్డి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో మహా సంపర్ కు అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలు,నెరవేర్చని హామీలపై కరపత్రాలు స్టిక్కర్ ద్వారా ప్రజలకు వివరించారు.అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు మోటూరు శ్రీకాంత్ మాట్లాడుతూ.రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా డబ్బులు జమ చేస్తుందని,ఉపాధి హామీ పథకం కేంద్రం నిధులతో నడుస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే సర్పంచ్,మున్సిపల్ ఖాతాల్లో నేరుగా కేంద్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని,కానీ రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని ఆయన అన్నారు.



కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి గెలిచిన తర్వాత ఎలాంటి రాజకీయ కక్షలు లేకుండా నియోజకవర్గ ప్రశాంతంగా ఉందని వెంకటరమణారెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని అభివృద్ధికి సహకరిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు.అందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలిపేవారు 924001536 నెంబర్ కి మిస్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీని బలపరచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ ఉంటా లక్ష్మారెడ్డి నాయకులు కాసర్ల శ్రీనివాస్ వేణు రజినీకాంత్ లక్ష్మీపతి రఘు రాజగోపాల్ భరత్,తన లక్ష్మి, భూమేష్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి





**భాగ్యనగర్ గణేశ్ సంస్కృతి కేంద్ర కమిటీ సభ్యులు రూప్రాజ్**

**రాజేంద్రనగర్,ఆగస్టు03(సూర్యరేఖ)**గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని భాగ్యనగర్ గణేశ్ సంస్కృతి కేంద్ర కమిటీ సభ్యులు రూప్రాజ్ అన్నారు.భాగ్యనగర్ గణేష్ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ సమావేశం బండ్లగూడలోని శారదాధామం సరస్వతి శిశు మందిర్లో అసెంబ్లీ గణేష్ సమితి కన్వీనర్ వై.శ్రీధర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి భాగ్యనగర్ గణేశ్ సంస్కృతి కేంద్ర కమిటీ సభ్యులు రూప్రాజ్ ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శనం చేశారు.గణేష్ ఉత్సవ సమితి ఏర్పడి 46 సంవత్సరాలు కావస్తుందన్నారు.ప్రముఖ స్వతంత్ర సమరయోధులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఏర్పాటు చేసిన ఈ సామూహిక గణేష్ ఉత్సవాలు హిందువులకు అతి పెద్ద పండుగగా యువకులకు ఎంతో ఉత్సాహంగా పండుగ జరుపుకుంటారన్నారు.ముఖ్యంగా భాగ్యనగరంలో సంప్రదాయాలతో అలంకరణతో గణేష్ మండపాలు నిర్వహిస్తామన్నారు.ఈ పండుగకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు లభిస్తుందన్నారు.ఈ సంవత్సరము ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు లేక ప్రజలు అంధకారంలో ఉన్నారని,మండపాలకు,నిమజ్జనానికి వెళ్లే దారిలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ఈ సంవత్సరం భాగ్యనగర్ గణేష్ సమితి ముందుగానే సమావేశాలై సౌకర్యాలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంద న్నారు. కావున రాజేంద్రనగర్ అసెంబ్లీలో అన్ని డివిజన్లలో మండప నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.ఇటు భక్తులకు ప్రభుత్వానికి వారధిలాగా గణేష్ సమితి నిర్వాహకులు పనిచేస్తారన్నారు.కావున పెద్ద ఎత్తున గణేష్ మండపాలు భజన మండలి దేవాలయ కమిటీ వారు గణేష్ సమితిలో చేరి వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఈ భగవంతుని కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుకున్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు టి.అంజన్ కుమార్ గౌడ్,చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి,రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి ఎం.కొమురయ్య,అసెంబ్లీ బిజెపి కన్వీనర్ పి మల్లేష్ యాదవ్,జాయింట్ కన్వీనర్ బిమహాలింగం గౌడ్,అసెంబ్లీ గణేష్ జాసంబి జాయింట్ కన్వీనర్ ఒక బాల్రెడ్డి,రాజ్ పాల్ రెడ్డి,ఎస్. విజయకుమార్ ఎస్. వెంకటేష్ జి.బాబురావు,బాలకృష్ణ,ఈ వేణుగోపాల్ ఎల్.నాగేష్ రాజశేఖర్ రెడ్డి,వైఎస్.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి చదువుకై ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**మందమర్రి,ఆగస్టు03(సూర్యరేఖ)**పట్టణంలోని మొదటి జోన్ కు చెందిన పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థి ఎగ్గేటి రుతిక్ విద్యా అభ్యాసానికి గాను,ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మేమున్నామంటూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. దాతలు విరాళాల రూపంలో సేకరించిన ఐదు వేల రూపాయల నగదును ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్,ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్ లు మాట్లాడుతూ..పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రుతిక్ స్కూలు ఫీజు చెల్లించ లేని స్థితిలో ఉన్నారని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం అందివ్వడంతో స్పందించిన సంస్థ సభ్యులు,దాతల సహకారంతో రూ.5 వేలు సేకరించి విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేశామని తెలిపారు.పట్టణ ప్రజలు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో పేదరికంతో,ఎలాంటి ఉపాధి లేకుండా బాధపడుతున్న వారి వివరాలను తమ దృష్టికి తీసుకు వస్తే వారికి సంస్థ పరంగా సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలుస్తామన్నారు.కాగా నిరుపేద విద్యార్థి స్కూల్ ఫీజుల కోసం సహకరించిన తన్నీరు మధుకర్,బిర్లా టిఎస్ఎం దాడి రాజు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్,కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్,జావిద్ పాషా,లోబో,చింటూ,రాజు,నాగరాజు,అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## రామయంపేటలో ఘనంగా స్నేహితుల దినోత్సవం...



**రామాయంపేట,ఆగస్టు03(సూర్య రేఖ)** స్నేహితుల దినోత్సవం సందర్భంగా రామాయంపేట పట్టణంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో 1987 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు సమావేశమై ఉత్సవాలు జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పదవ తరగతి 1987 బ్యాచ్ కు చెందిన స్నేహితులు దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వారి సాధన బాధాకాలను చర్చించుకున్నారు.ఈ సందర్భంగా నిజాంపేట మండలం మిషన్ భగీరథ ఏఈ నక్క బిక్షపతి మాట్లాడుతూ..స్నేహితుల దినోత్సవం సందర్భంగా పదవ తరగతి బ్యాచ్ స్నేహితుల కలవడం జరిగిందన్నారు.భవిష్యత్తులో బీద వర్గాల వారికి సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిజి శ్రీనివాస శర్మ,గంగాధర్ గుప్తా శీలం మల్లారెడ్డి,చంద్రపు మహేందర్ రెడ్డి,కొండంగారీ రమేష్ ఎనిశెట్టి శ్రీనివాస్,బల్ల యాదగిరి,నవాత్ శ్రీనివాస్,నక్క రమేష్ చారి పాల్గొన్నారు.

## సిపిఐ నాయకునికి ఘనంగా నివాళులు



**మందమర్రి,ఆగస్టు03(సూర్యరేఖ)** సీపీఐ పార్టీ దీపక్ నగర్ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ రాయబారపు జనార్దన్ శనివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందటం పట్ల సిపిఐ ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.సంతాప సందేశంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ..కమ్యూనిస్టు యోధుడు రాయబారపు జనార్దన్ సిపిఐ పార్టీలో నిస్వార్థంగా ప్రజల కోసం తనవంతు బాధ్యతగా ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నాడని,వారి అకాల మరణం బాధాకరమని,ప్రజలను జాగృతం చేసి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,రాయబారపు వెంకన్న, మహిళా నాయకురాలు పద్మ,ఏఐటీయూసీ బ్రాంచి కమిటి నాయకులు పాల్గొన్నారు.

# శివరాంపల్లిలో అ'పూర్వ' సమ్మేళనం.. 30ఏండ్లకు కలుసుకున్న దోస్తులు









**30ఏళ్ల తర్వాత...జ్ఞాపకాలతో సంబరపడ్డారు..!**

మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం..అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 30 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్? ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు.. ఆత్మీయ సమ్మేళ నంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు..ఆ మధురమైన క్షణాలు.మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు..

**రాజేంద్రనగర్,ఆగస్టు03(సూర్యరేఖ)** వారంతా ఒకే పాఠశాలలో చదివారు.కానీ ఇప్పుడు వారి మధ్య పలకరింపులు లేవు..కనీసం ఫోన్ చేసి మాట్లాడే అవకాశం లేదు..కలుసుకోవాలని ఉన్న కుదరని పరిస్థితులు..ప్రస్తుతం వారంతా ఎక్కడెక్కడో ఉద్యోగ,వ్యాపారాల్లో స్థిరపడ్డారు. తామంత ఒకే చోట కలవాలన్న ఆలోచన కొందరిలో కలిగింది.ఆలోచన కార్యరూపం దాల్చడానికి రెండు సంవత్సరాలు సమయం పట్టింది ఎంతో ఓర్పుతో తమతో కలిసి చదివిన వారి వివరాలు సేకరించారు.30 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు.ఆదివారం శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగింది.ఈ సమ్మేళనానికి శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదిక అయింది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారంతా కుటుంబ సమేతంగా ఇక్కడికి తరలివచ్చారు.

**గుర్తుకొస్తునాయీ.!**

30 ఏళ్ల క్రితం హైస్కూల్ విద్యార్థులు ఇప్పుడు వారి పిల్లలు పదో తరగతి,ఇంటర్మీడియట్, పై చదువులు చదువుతున్నారు.ఆ రోజుల్లో కలిసి ఉండే కొంతమంది స్నేహితులు మినహా మిగతా వారెవరు ఒకరినొకరు పలకరించుకునే పరిస్థితులు ఉండేవి కాదు.ఇప్పుడు ఆకస్మత్తుగా కలుసుకోవడం వారిలో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలుగజేసింది.ఆప్యాయంగా పలకరించుకున్నారు.'ఒరేయ్..నన్ను గుర్తుపట్టావా.? నేను నీ ఫ్రెండ్ రా అంటూ ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్ళిపోయారు.ఇలా ప్రతి ఒక్కరూ పూర్వ మిత్రులతో కలిసి ముచ్చటించుకున్నారు.గత అనుభూతులను నెమరు వేసుకున్నారు.మధుర స్మృతులు,తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థులు చిన్ననాటి చిలిపి పనులు,మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు,అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు.తోటి మిత్రులనున ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు పుల్లారెడ్డి ఈశ్వరయ్య ఆర్.సరళ కిషన్ నాయక్ విజయ్ కుమార్ నరసింహచారి విద్యా కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి,లను పూర్వ విద్యార్థులు మెమోటోలతో ఘనంగా సత్కరించి సన్మానం చేసి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం నాటి జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ నాలుగు పదుల వయస్సులోనే చిన్నపిల్లలుగా ఆడిపాడి పండగ చేసుకున్నారు.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు వ్యక్తిగత,శారీరక,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది..**
**ఇప్పటివరకు జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాలేదు..**
**మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా ఆకస్మిక సందర్శనలు చేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్**





**రామాయంపేట,ఆగస్టు03 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిపాలన,ప్రజల ఆరోగ్యరక్షణ కోసం ఎంతో కృషి చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం సైకిల్ పై 20 కిలోమీటర్ల ప్రయాణించి రామాయంపేట ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఎలా వెళ్ళామనేది కాదు క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదని ఆరా తీశారు. విద్యా,వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ప్రజలు వ్యక్తిగత శారీరక, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరిచేరేమని సూచించారు. జిల్లా కలెక్టర్ దంపతులు సైకిల్ పై 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి రామాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు,సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్,డెలివరీ రిజిస్టర్,పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు.పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్యశాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని,జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిగాపెట్టమన్నారు. వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూ,వైద్య సిబ్బంది సమయపాలన,మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని,తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ ప్రమాద సాయి కేసులు ఎక్కడ లేవన్నారు. ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లు నిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలందరూ సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును భర్తీ చేసి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రకాల మౌలిక మౌలిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు.ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు రామాయంపేట ఆసుపత్రిలో వసతులపై ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం..



**రామాయంపేట,ఆగస్టు03(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని శారద బాంకెట్ హాల్ నందు ఆదివారం ఉజ్వల విద్యాలయం హై స్కూల్ రామాయంపేట 2002-2003 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వారికి మెమెంటోలు అందజేసి బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..ఈ వేదికపై మీ అందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని,దాదాపు 22 ఏళ్ల తర్వాత,మనమంతా ఒకేచోట చేరడం అనేది ఒక అరుదైన అవకాశం.ఈ అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.మన ఉజ్వల విద్యాలయం పాఠశాలలో గడిపిన మధురమైన క్షణాలు,స్నేహాలు జ్ఞాపకాలు మనందరి జీవితాల్లో ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు.ఈ సమ్మేళనం మనందరికీ ఒక ప్రత్యేక సందర్భం.ఇక్కడ మనం ఒకరికొకరు పాత అనుభవాలను,జ్ఞాపకాలను పంచుకోవడమే కాకుండా,భవిష్యత్తు కోసం ఒకరికొకరు సహాయం చేసుకోవడానికి,సహకరించుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారుఈ రోజు ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎంతో ఎదిగారని ఎంతో సాధించారు.కొందరు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.మరికొందరు వ్యాపారవేత్తలుగా ఎదిగారు. మరికొందరు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు.మీరంతా సాధించిన విజయాలు చూసి చాలా గర్వంగా ఉందన్నారు.మీరు చదువుకునే రోజుల్లో మీ గురువుల బోధనలు,మీ స్నేహితులతో గడిపిన సమయం,అల్లరి చేష్టలు,ఇవన్నీ ఈ రోజు మీకు గుర్తుకొస్తున్నాయని నమ్ముతున్నామన్నారు. మీ జీవితాల్లో ఈ అనుభవాలు ఎంతో విలువైనవి.ఈ రోజు ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎంతో ఎదిగారని వాటిని గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం మనందరి మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.మీ అందరితో కలిసి మరెన్నో ఆత్మీయ రోజులను పంచుకోవాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉజ్వల విద్యాలయం ఉపాధ్యాయులు నావత్ సురేష్,దేవేందర్ శ్రీనివాస్ వెంకట స్వామి చక్రవర్తి,ఏగొండస్వామి,రమేష్,విద్యార్థులు శీలం అవినాష్ రెడ్డి ప్రసాద్ యాదగిరి గౌడ్,చైతన్య లావణ్య సురేష్ శంకర్ రాజశేఖర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన సిమెంట్ షాపును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు..




**శివంపేట,ఆగస్టు03(సూర్యరేఖ)**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నూతన సిమెంట్ షాపు ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు హాజరైనారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సిమెంట్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగింది.అలాగే సత్యనారాయణ వ్రత తీర్థ ప్రసాదాలు స్వీకరించిడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిట్కుల మైపాల్ రెడ్డి, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పీటిసి జంగం వెంకటేష్,బండారి నగేష్,బండారి ఎల్లమ్మ,బండారి శ్రీనివాస్,గొల్లపల్లి పెద్ద నరసన్న,కాంగ్రెస్ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లోకి కెమికల్ వ్యర్థ జలాలు వదులుతున్న డిఆర్ఎంఆర్ఎం లాబరేటరీస్ ప్రైవేట్ పరిశ్రమ..

## దుర్వాసనతో భరించలేని భాదలు పడుతున్న రామంతపూర్ గ్రామస్తులు..

## సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

## పత్తాలేని కాలుష్య బోర్డు అధికారులు..

## పట్టించుకోని పంచాయతీశాఖ అధికారులు ..







**మాసాయిపేట,ఆగస్టు03(సూర్యరేఖ)** కాలుష్య నియంత్రణ మండలి కళ్లు మూసుకుంటే రసాయన పరిశ్రమలు నిర్భయంగా కాలుష్య కూట విషాన్ని చిమ్మేస్తున్నాయి.పరిశ్రమలు ఎక్కడో తమ ఉత్పత్తులను ఉత్పత్తి చేసి దర్జాగా తమ దందా చేసుకుంటూ ఉంటున్నాయి.కానీ అవి వదులుతున్న భయంకరమైన రసాయనాల ను డిఆర్ఎంఆర్ఎం లాబరేటరీస్ ప్రైవేట్ పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో జీవించే అమాయక జనాల ఆరోగ్యాన్ని జబ్బులకు గురిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాలు,జనావాసాల్లో నెలకొల్పేలా అనుమతులు ఇస్తుందెవరో..?ఆయా పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం ప్రమాణాలను పరీక్షించేదెవరో పట్టించుకునెదెవరో..తెలియక రామంతపూర్ గ్రామ ప్రజలు అనారోగ్యాలపాలౌతున్నారు.

**కాలుష్యమయంగా రామంతపూర్ గ్రామం..**

డిఆర్ఎంఆర్ఎం లాబరేటరీస్ ప్రైవేట్ పరిశ్రమ లోని కెమికల్ జలాలను పరిశ్రమ వెనకాల ఉన్న వ్యవసాయ భూములలోకి వదిలేయడంతో మొత్తం కాలుష్యమయంగా మారింది.దీంతో పాటు పరిశ్రమ వదిలేసిన వ్యర్థ పదార్థాలతో పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు భరించలేని అవస్థలు పడుతున్నామని పలువు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ విడుదల చేసే వ్యర్థ జాలల వల్ల వాసన భరించలేక ఇంట్లో ఉండలేక నరకయాతన అనుభవిస్తున్నామని పలువురు గ్రామస్తులు తెలిపారు.దీంతో గ్రామస్తులు గ్రామంలో ఉండడం కంటే బయట ప్రాంతంలో నే ఎక్కువ సమయం గడుపుతున్నారని పలువురు స్థానికులు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో పాటు గ్రామస్తులు సీజనల్ వ్యాధులు బారిన పడి అనారోగ్యాల పాలవుతున్నారని పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**పత్తాలేని కాలుష్య బోర్డు అధికారులు...**

డిఆర్ఎంఆర్ఎం లాబరేటరీస్ ప్రైవేట్ పరిశ్రమ ద్వారా ప్రజలు ఇబ్బందిపడుతున్న పట్టించుకోవా ల్సిన కాలుష్య నియంత్రణ అధికారులు మాత్రం



పత్తాలేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ వ్యర్థ పదార్థాలను పరిశ్రమ నుంచి పంట పొలాల్లోకి వదిలేయడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని,ఈ సమస్యను వెంటనే ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ అధికారులు డిఆర్ఎంఆర్ ఎం లాబరేటరీ స్ ప్రైవేట్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం



**హైదరాబాద్ :** బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సుల్లో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్?కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4 క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో 160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సు నుంచి బయటికి వెళ్లాలని అనుకుంటే అవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం : తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్. చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జూన్ 20 న జేఎన్?టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్ఆర్ యూనివర్సిటీ, హాసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతి టి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్, ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

## హైదరాబాద్ కలెక్టర్ హరిచందనపై సీఎస్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్



**హైదరాబాద్ :** కలెక్టర్ హరిచందన, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ రేషన్ కార్డుల విషయంలో తప్పుడు ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణకు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ గౌడ్ ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హరిచందన, డీఎస్ చౌహాన్ పాల్గొన్నారని.. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేశారని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. 'గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల ఇచ్చిన దాఖలాలు లేవు. చాలామంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు' అని డీఎస్ చౌహాన్ అన్నారని తెలిపారు. అలాగే 'గత 12 ఏళ్ల కింద నేను సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు రేషన్ కార్డులు ఇచ్చాం. మళ్లీ ఇప్పుడే ఇస్తున్నాం' అని హరిచందన వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. ఇవన్నీ తప్పుడు ఆరోపణలేనని.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనల ప్రకారం 6.47 లక్షల రేషన్ కార్డులను ఇచ్చిందని ఆ లేఖలో వివరించారు. అధికారులు ప్రజాప్రతినిధుల మెప్పు కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న సదరు అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. అధికారుల పనితీరును డీపీవోటీకి నివేదించాలని కోరారు. సదరు అధికారులు బహిరంగ క్షమాపణతో పాటు వాస్తవాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## కేయూ దూరవిద్య పీజీ,డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో ఎస్ డిఎల్ సిఈ స్టడీ సెంటర్**

**-పీజీ అన్ని సబ్జెక్టులు,డిగ్రీ అన్ని కోర్సులు అందుబాటులో కలవు**

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**




**బెల్లంపల్లి,ఆగస్టు03(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య ఎస్ డి ఎల్ సిఈ పిజి డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 11వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓపెన్ పీజీలో ఎంఏ,ఎంకామ్,ఎంఎస్సీలో అన్ని సబ్జెక్టులలో చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ,బీకాం,బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు.దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా,డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ లో వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో అక్కడ కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు.వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## శాలువాతో సన్మానం...



**కొల్చారం,ఆగస్టు03(సూర్య రేఖ):** కొల్చారం మండలం ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ మొయి నోద్దీన్ కలిసి అభినందనలు తెలియజేసిన తాజా మాజీ కొల్చారం మండల వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్ లు కలిసి ఎస్సై మొహమ్మద్ మొయినోద్దీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతలను కాపాడే విషయంలో ఇంతకు ముందున్న వారి కంటే ఎక్కువగా ప్రజలతో మమేకమై ప్రజా దీవెనలను మన్నెలను పొందాలని, సమాజంలో జరుగుతున్న క్రైమ్ పై దృష్టి పెట్టి ప్రజలకు శాంతిని నెలకొల్పాలనీ ఆకాంక్షిస్తున్నామని వారు అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ప్రజలు ఫోన్ చేయొచ్చు అని,ప్రజా సమస్యలపై దృష్టి పెడతానని పరిష్కార దిశగా ముందుకు నడుస్తానని ఎస్సై అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ వాణి మెదక్ జిల్లా కార్యదర్శి జయరాజ్,బాలరాజ్ పాల్గొన్నారు.

## గగన్ పహాడ్ లో ఘనంగా స్నేహితుల దినోత్సవం..



**రాజేంద్రనగర్,ఆగస్టు03 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం యువకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మిత్రులు అంతా ఒకచోట కలిసి కేక్ లు కట్ చేసి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందఠరేగా ఆనందోత్సహాలతో వేడుకలు జరుపుకున్నారు.ఒకరికొకరు పరస్పరం చేతులకు ఫ్రెండ్ షిప్ డే గుర్తుగా బ్యాండ్లను కట్టుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందఠరేగా పలువురు మాట్లాడుతూ. స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని పేర్కొన్నారు.స్నేహం విలువైనది,వెల కట్టలేనిది, స్నేహానికి మించిన అద ృష్టం మరోటి లేదన్నారు.నిస్వార్థంగా సహాయం అందించే వారే నిజమైన స్నేహితులని తెలిపారు.స్నేహానికన్నా లోకాన లేదు మిన్న అని కొనియాడారు.స్నేహబంధం ఎంతో విలువైనదనీ మంచి స్నేహితులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఒక్కసారి స్నేహం వీడితే మళ్లీ బలపడటం కష్టమని పేర్కొన్నారు.తమ కష్టసుఖాలను పంచుకొనే స్నేహితుడు ఉన్నప్పుడు మనలో ఆత్మస్థైర్యం పెరుగుతుంద న్నారు. స్నేహితుడు ఇచ్చిన ధైర్యంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు.స్నేహంలో చిన్న చిన్న మనస్పర్థలు వచ్చినా సర్దుకుపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శీలం తిరుపతిరెడ్డి,ఔరాడి రమేష్ ముదిరాజ్,సరికొండ వెంకటేష్,సూరెడ్డి కరుణాకర్ రెడ్డి,శీలం జగన్మోహన్ రెడ్డి,మాడపాటి కిషోర్ కుమార్,స్టార్ వెంకట్ రెడ్డి,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి ఎనుముల ధనంజయరెడ్డి,అమ్రేష్,సూరెడ్డి సాయిక ృషా?రెడ్డి, మోహన్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,మమ్మద్ ఇబ్రహీంఖాన్,చిట్టి మురళి,అజయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఏడబ్ల్యూఎస్ కొత్త సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మోడల్




బెంగళూరు: అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) కొత్తగా ఏఐ డ్రివెన్ డెవలప్‌మెంట్ లైఫ్‌సైకిల్ మోడల్‌ను ఆవిష్కరించింది. కైరో, అమెజాన్ క్యూ డెవలపర్‌లాంటి టూల్స్‌ను ఉపయోగించి, కృత్రిమ మేధ (ఏఐ)తో సాఫ్ట్‌వేర్‌ను రూపొందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. దీనితో మానవ పర్యవేక్షణలో కోడింగ్, టెస్టింగ్‌లాంటి పనులను ఆటోమేట్ చేయడం ద్వారా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే వ్యవధిని నెలల నుంచి రోజుల స్థాయిలోకి కుదించవచ్చని సంస్థ తెలిపింది. అలాగే మెరుగైన ఏఐ విధానాలను షేర్ చేసుకునేందుకు ఏఐ-నేటివ్ బిల్డర్స్ కమ్యూనిటీని కూడా ప్రవేశపెట్టినట్లు వివరించింది. అటు ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్ ద్వారా అంతర్జాతీయంగా 27 లక్షల మంది విద్యార్థులకు, ఉచితంగా ఏఐ ట్రైనింగ్ యాక్సెస్ అందిస్తున్నట్లు ఏడబ్ల్యూఎస్ తెలిపింది. జనరేటివ్ ఏఐని ఉపయోగించి వాస్తవ ప్రపంచపు సవాళ్లను పరిష్కరించే డెవలపర్లకు 2 మిలియన్ డాలర్ల విలువ చేసే క్రెడిట్స్‌ను ఇచ్చేలా ఏడబ్ల్యూఎస్ ఏఐ లీగ్‌ను కూడా ప్రకటించింది.

## 7 నుంచి జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఐపీఓ




ప్రముఖ పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్‌కు చెందిన జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ సంస్థ జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ఈ నెల 7న ప్రారంభమై 11న ముగియనుంది. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణ లక్ష్యాన్ని మాత్రం కంపెనీలో గతంలో నిర్దేశించుకున్న రూ.4,000 కోట్ల నుంచి రూ.3,600 కోట్లకు తగ్గించుకుంది. ఐపీఓలో భాగంగా రూ.1,600 కోట్ల తాజా ఈక్విటీని జారీ చేయడంతో పాటు ప్రస్తుత వాటాదారులకు చెందిన రూ.2,000 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిన విక్రయించనున్నట్లు సెబీకి సమర్పించిన రెడ్ హియరింగ్ ప్రాస్పెక్ట్‌స(ఆర్‌హెచ్‌పీ) లో కంపెనీ వెల్లడించింది. ఓఎఫ్ఎస్ ద్వారా ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం అపోలో మేనేజ్‌మెంట్ రూ.931.80 కోట్లు, సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ రూ.938.50, ప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ రూ.129.70 కోట్ల విలువైన వాటాను ఉపసంహరించుకోనున్నాయని జేఎసడబ్ల్యూ వెల్లడించింది. ఆర్సిల్ ఐపీఓ కోసం దరఖాస్తు: అవెన్యూ క్యాపిటల్ పెట్టుబడులు కలిగిన అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఆర్సిల్).. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా ప్రస్తుత ప్రమోటర్లు, వాటాదారులు 10.54 ఈక్విటీ కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నట్లు డీఆర్‌హెచ్‌పీలో కంపెనీ పేర్కొంది.

# యూపీఐలో వచ్చిన మార్పులేమిటంటే

మీరు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్‌లు వాడుతున్నారా..? ఈ యాప్‌ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను వినియోగించుకుంటున్నారా..? అయితే, ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఈ నెల 1 నుంచే యూపీఐ సేవల్లో కొన్ని మార్పులు వచ్చాయి. అయితే, ఈ మార్పులతో రోజువారీ చెల్లింపులపై ఎలాంటి ప్రభావం ఉండనప్పటికీ, యూపీఐ సేవల వినియోగంపైన మాత్రం యూపీఐ అభివృద్ధి, నిర్వహణ సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొన్ని పరిమితులను విధించింది. ఆ వివరాలు..




**బ్యాంక్ బ్యాలెన్స్**

ఇప్పటివరకు వినియోగదారులకు యూపీఐ ద్వారా అనుసంధానిత బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉందని ఎన్ని సార్లైనా పరిశీలించే వెసులుబాటు ఉంది. తాజాగా ఈ సేవలపై ఎన్‌పీసీఐ పరిమితి విధించింది. ఈ నెల 1 నుంచి ఒక్కో యూపీఐ యాప్ నుంచి రోజులో 50 సార్లు మాత్రమే బ్యాంకు అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను చెక్ చేసుకునే వీలుంటుంది. అత్యధిక లావాదేవీలు చోటు చేసుకునే సమయాల్లో వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, యూపీఐ యాప్ నుంచి జరిపే ప్రతి చెల్లింపు పూర్తయ్యాక మీ ఖాతాలో నిల్వ ఎంత మిగిలి ఉందనేది వెంటనే చూడగలుగుతారు.

**ఆటో చెల్లింపులు**

వర్తకులకు స్వయంచాలక (ఆటోమెటిక్) చెల్లింపులు లేదా నెలవారీ ఈఎంఐ, ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్రమానుగత పెట్టుబడులు (సిప్) వంటి పునరావృత చెల్లింపులను ఇకపై ఉదయం 10 గంటలకు ముందు లేదా రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యవస్థపై లావాదేవీల ప్రాసెసింగ్ భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

బ్యాంక్ అకౌంట్ వివరాలు యూపీఐ వినియోగదారులు ఇకపై తమ మొబైల్ నంబరుతో అనుసంధానితమైన బ్యాంకు ఖాతాల వివరాలను రోజులో గరిష్ఠంగా 25 సార్లు మాత్రమే పొందగలుగుతారు.


**పేమెంట్ స్టేటస్**

యూపీఐ వినియోగదారులు పెండింగ్‌లో ఉన్న లావాదేవీ స్టేటస్ (స్థితిని) కేవలం మూడు సార్లే చెక్ చేసుకునే వీలుంటుంది. అది కూడా, ఒకసారి పరిశీలించాక కనీసం 90 సెకన్ల తర్వాతే మళ్లీ చెక్ చేసుకోగలుగుతారు.

### రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్..

# 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది. ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి




మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ.147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది.

బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నది. ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ.349, రూ.379, రూ.399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్నప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు.

# స్పోర్ట్స్

# దృష్టంతా మ్యాచ్‌పైనే..! పనిభారంపై సిరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు!

భారత్-ఇంగ్లండ్ మధ్య చివరిదైన టెస్ట్ మ్యాచ్ రసవత్తరంగా మారింది. భారత్ నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. ఇంగ్లండ్ గెలుపొందాలంటే ఇంకా 324 పరుగులు చేయాలి. అయితే, సిరీస్‌లో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ బౌలింగ్ చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి విశ్రాంతి లేకుండా ఈ ఫాస్ట్ బౌలర్ వరుసగా ఐదు టెస్టు మ్యాచులు ఆడాడు. జట్టుకు అవసరమైన సందర్భాల్లో వికెట్లు తీస్తూ ఆదుకుంటూ వస్తున్నాడు. సిరాజ్ ప్రస్తుతం సిరీస్‌లో అత్యధికంగా 19 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌లలో దాదాపు 160 ఓవర్లు బౌలింగ్ వేసి ఆకట్టుకున్నాడు. అయితే, వరుస మ్యాచుల నేపథ్యంలో విశ్రాంతి తీసుకోవాలని అనిపించిందా? అని సిరాజ్‌ను ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను విశ్రాంతి గురించి ఆలోచించను. ఎప్పుడూ మ్యాచ్ గురించి మాత్రమే ఆలోచిస్తాను. దేశం కోసం ఆడటాన్ని నేను ఇష్టపడతాను. నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని నేను




కోరుకుంటాను. ప్రణాళిక రూపొందించుకొని వాటిని అమలు చేస్తేనే ఫలితాలు వస్తాయి' తెలిపాడు. ప్రస్తుతం టీమిండియాలో పనిభారం అంశం చర్చనీయాంశంగా మారింది. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు టీమ్ మేనేజ్‌మెంట్ ఐదు టెస్టుకు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు ఐదు మ్యాచుల్లో మూడు మ్యాచులకు అందుబాటులో ఉంటాడని సెలక్షన్ కమిటీ చైర్మన్ అగార్కర్ సైతం తెలిపాడు. బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ బౌలింగ్ భారాన్ని తన భుజాలపై వేసుకున్నాడు. తాను బాధ్యతలు తీసుకునేందుకు ఇష్టపడతానని సిరాజ్ తెలిపాడు. తనకు బాధ్యతలు అంటే ఇష్టమని.. తాను జస్సీ బాయ్‌ని మిస్ అవుతున్నానని, తనకు అతను సీనియర్ బౌలర్ అని తెలిపాడు. వేర్వేరు బ్యాట్స్‌మెన్‌లకు ఎలా బౌలింగ్ చేయాలో చూపిస్తాడని.. జస్సీ బాయ్ లేకపోతే అదనపు బాధ్యత తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. కానీ తాను అదనపు ఒత్తిడి తీసుకోకుండా అన్ని విషయాలను సులభంగా ఉంచేందుకు ప్రయత్నిస్తానని సిరాజ్ చెప్పుకొచ్చాడు. బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 16.2 ఓవర్లు వేసి 86 పరుగులు ఇచ్చి నాలుగు కీలక వికెట్లు తీశాడు. ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్‌ను పెవిలియన్‌కు పంపాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓవర్లు వేసి 15 పరుగులకు ఓ వికెట్ తీశాడు.

## సెంచరీ పూర్తి చేసిన సిరాజ్.. విదేశాల్లో మొనగాడు



ఓవల్ టెస్ట్‌లో భారత్ పట్టు సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే భారత్ మరో 9 వికెట్లు తీయాలి. ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉంది. ఇదే మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే మరో 324 పరుగులు చేయాలి. చేతిలో 9 వికెట్లు ఉన్నాయి. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇం?గ్లండ్ వికెట్ నష్టపోయి 50 పరుగులు చేసింది. బెన్ డకెట్ 34 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. సిరాజ్ అద్భుతమైన బంతిలో జాక్ క్రాలేను (14) క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రాలే వికెట్‌తో సిరాజ్ ఓ అరుదైన ఘనత సాధించాడు. విదేశీ టెస్ట్‌ల్లో సిరాజ్ 100 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ మైలురాయిని సిరాజ్ కేవలం 27 టెస్ట్‌ల్లో తాకాడు. టెస్ట్ కెరీర్‌లో మొత్తంగా 119 వికెట్లు తీసిన సిరాజ్ విదేశాల్లోనే సింహభాగం వికెట్లు తీసి ఓవర్సీస్ మొనగాడనిపించుకున్నాడు. సిరాజ్ స్వదేశంలో కేవలం 19 వికెట్లు (14 మ్యాచ్‌ల్లో) సాధించాడు. మ్యాచ్ విషయానికొస్తే.. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసి ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (118) సెంచరీతో కదంతొక్కగా.. ఆకాశ్‌దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్ 5 వికెట్లు తీశాడు. అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌటైంది. జాక్ క్రాలే (64), హ్యారీ బ్రూక్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ తలో 4 వికెట్లు తీశారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకే ఆలౌటైంది. భారత ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ (57) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగాడు. ఐదు మ్యాచ్‌ల ఈ టెస్ట్ సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకపడి ఉంది.

## ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు.. గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్..!

రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టను మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ



ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్‌లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్పలేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహించినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

# ఆ పోస్టర్‌తో నా కల నెరవేరింది: ఆనంద్ దేవరకొండ



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ హీరోలుగా, వైష్ణవీ చైతన్య హీరోయిన్‌గా నటించిన చిత్రం 'బేబి'. ఎస్‌కేఎన్ నిర్మించిన ఈ చిత్రం 2023 జూలై 13న విడుదలైంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డ్సులో ఈ సినిమాకి ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్‌గా సాయి రాజేశ్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా పీవీఎన్ఎస్ రోహిత్ జాతీయ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చిత్రబృందం మాట్లాడారు. సాయి రాజేశ్ మాట్లాడుతూ– 'బేబి'సినిమాకు ప్రతి ఒక్కరూ హీరోనే... అంతా ప్రాణం పెట్టి పని చేశారు. మాకు వచ్చిన బెస్ట్ స్క్రీన్ ప్లే అవార్డ్ మా ఎడిటర్ విప్లవ్‌కి కూడా చెందాలి. నన్ను ఎవరూ నమ్మని రోజు ఎస్‌కేఎన్ నమ్మినందుకు థ్యాంక్స్" అని చెప్పారు. బేబి సినిమా కోసం టీమ్ మొత్తం ప్రాణం పెట్టి పని చేశాం. మా చిత్రం జాతీయ అవార్డు గెల్చుకోవడం ఆనందంగా ఉంది. నా సినిమా పోస్టర్ మీద నేషనల్ అవార్డ్ విన్నర్ అనే పేరు చూడటంతో నా కల నెరవేరిన అనుభూతి కలుగుతోందని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. బేబిలో ప్రేమిస్తున్నా అనే పాటకి బెస్ట్ సింగర్‌గా జాతీయ అవార్డు అందుకోనుండటం సంతోషంగా ఉందని సింగర్ పీవీఎన్ఎస్ రోహిత్ పేర్కొన్నారు. ఈ సినిమాలో నేనూ భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు హీరోయిన్ వైష్ణవి చైతన్య. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ బేబికి జాతీయ అవార్డులు రావడంతో మరిన్ని మంచి చిత్రాలు చేయాలనే బాధ్యత మాపై పెరిగిందని అన్నారు.



# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో.. నెట్టింట వైరల్‌గా మారిన పిక్

ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ఘాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫోటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

# తెలుగులోకి రాబోతున్న కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రమ్ సో'




చిన్న సినిమాగా విడుదలై కన్నడలో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సినిమా తెలుగులో విడుదల కాబోతుంది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది. జూలై 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తూ, విశ్లేషకుల ప్రశంసలు అందుకుంటోంది. రాజ్ బి శెట్టి సహ–నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రాన్ని జెపి తుమినాడ్ దర్శకత్వం వహించారు. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం, వినూత్నమైన కథాంశంతో కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. తాజాగా ఈ చిత్రం కన్నడలో అరుదైన రికార్డును నమోదు చేసుకుంది. కేవలం రూ.3 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.28 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అంతేగాకుండా కేవలం మూడు రోజుల్లోనే ఈ చిత్రం 3.80 లక్షలకు పైగా టిక్కెట్లు అమ్ముడై, ఒకే రోజులో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక టిక్కెట్లు అమ్ముడైన కన్నడ చిత్రంగా రికార్డు సృష్టించింది.




# అప్పుడే ఓటీటీలోకి గాలి జనార్ధనరెడ్డి కుమారుడి సినిమా

మాజీ మంత్రి, ప్రముఖ రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరిటీ రెడ్డి హీరోగా నటించిన మొదటి సినిమా జూనియర్. దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి తెరకెక్కించిన ఈ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లో శ్రీలీల హీరోయిన గా నటించింది. అలాగే కన్నడ నటుడు రవిచంద్రన్, జెనీలియా డిసౌజా కీలక పాత్రలు పోషించారు. జులై 18న కన్నడతో పాటు తెలుగులో ఒకేసారి విడుదలైన జూనియర్ సినిమా ఓ మోస్తరుగా ఆడింది. ముఖ్యంగా ఇందులోని వైరల్ వయ్యారి పాట సోషల్ మీడియాను షేక్ చేసింది. శ్రీలీలతో పాటు కిరిటీ రెడ్డి వేసిన స్టెప్పులు సినిమాలో హైలెట్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరుగా ఆడిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 9 నుంచే ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు వార్తలు వస్తున్నాయి. నిజానికి ఈ సినిమా ఆగస్ట్ 15 న ఓటీటీలోకి రానుందని మొదట ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఒక వారం ముందే స్ట్రీమింగ్ కు రానున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వారాహి చలన చిత్రం బ్యానర్ పై తెరకెక్కిన ఈ సినిమాలో రావు రమేష్, సత్య, వైవా హర్ష, సుధారాణి వంటి ప్రముఖ టాలీవుడ్ నటులు యాక్ట్ చేశారు. అలాగే ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించడం విశేషం.




# వీకెండ్‌లో కింగ్‌డమ్ దూకుడు..

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటించిన కింగ్డమ్ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుపోతుంది. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ స్పై గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాకు మొదటి నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. భారీ అంచనాల మధ్య జూలై 31న విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ టాక్ అందుకుంది. అలాగే మొదటి రోజే భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పటివరకు విజయ్ కెరీర్ లోనే ఓపెనింగ్ రోజునే భారీ వసూల్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. ఇక ఆ తర్వాత రోజు సైతం కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. మొదటి రోజు రూ.39 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం రెండు రోజులకు గానూ రూ.53 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు చిత్రయూనిట్ తెలిపింది. తాజాగా కింగ్డమ్ మూవీ మూడు రోజుల కలెక్షన్స్ అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమా మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.67 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు 53 కోట్ల వరుక థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఈ ఆదివారంతోపాటు వచ్చే వారం సైతం కింగ్డమ్ వసూళ్లు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో విజయ్ మాస్ యాక్షన్ అదరగొట్టారు. ఇక ఇందులో విజయ్ , సత్యదేవ్ మధ్య వచ్చే సీన్స్ ఆకట్టుకున్నాయి. అనిరుధ్ రవిచంద్రన్ అందించిన బీజీఎమ్ సినిమాకు హైలెట్ అయ్యింది. ఈ చిత్రంలో విజయ్ జోడిగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించి సంగతి తెలిసిందే.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,